www.vaarthavedhikasurya.com
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 112 | మంగళవారం | 18, ఫిబ్రవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## బీఆర్ఎస్ ఆఫీసులో ఘనంగా
# కేసీఆర్ జన్మదిన సంబురం

- కార్యకర్తలతో పోటెత్తిన తెలంగాణభవన్
- తలసాని నేతృత్వంలో ఏర్పాట్లు జోర్దార్



హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకలకు హాజరైన అతిథులకు డప్పు చప్పుళ్ళు, గిరిజన మహిళల నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. కేసీఆర్ 71 వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన 71 కిలోల భారీ కేక్‌ను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,



## అర్హులందరికీ
# రేషన్ కార్డులు

హైదరాబాద్,ఫిబ్రవరి 17 (వార్తావేదిక సూర్య): రాష్ట్రమంతటా కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన అర్జీలు, కుల గణనతో పాటు గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులు, మీ సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించే ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఇప్పటికే పలుమార్లు దరఖాస్తులకు అవకాశమిచ్చినప్పటికీ, మీ సేవా కేంద్రాల వద్ద రేషన్ కార్డులకు ఎందుకు రద్దీ

మిగతా 2లో..

## ఏపీపై కేంద్రానికి
# ఫిర్యాదు చేయండి

- నీటి తరలింపులో ఏపీది ఏకపక్షం
- టెలీమెట్రీ విధానమే దీనికి పరిష్కారం
- దీనిపై కేంద్రం వద్ద వాదించండి
- ఇరిగేషన్ శాఖ సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి 17 (వార్తావేదిక సూర్య): రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎండలు పెరిగిన కొద్దీ తలెత్తే గడ్డు పరిస్థితులను ముందస్తు అంచనా వేసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. రాబోయే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని నీటి పారుదల శాఖ ఉన్నత అధికారులను అప్రమత్తం చేశారు.

అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి వెళ్లి పరిస్థితులను పరిశీలించాలని, వాటికి అను గుణంగా పరిష్కార మార్గాలు అనుసరించాలని ఆదేశించారు. రైతులు ఇబ్బంది పడకుండా, పంటలు ఎండిపోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, పంటలకు సాగు నీటి విడుదలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్సారెస్పీతో పాటు ప్రధాన ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వలు, నీటి వినియోగం వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని, సాగు నీటికి తాగునీటికి ఎక్కడా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమని, రాష్ట్రమంతటా అన్ని ప్రాంతాల్లో సాగు తాగు నీరు. విద్యుత్తు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని సీఎం అన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగు నీరు, సాగునీటిని అందించేందుకు

మిగతా 2లో..



## రేవంత్ ఆడుతున్నది
# తొండి మ్యాచులు

- నీ మాటల్లో తొండి, హామీల అమల్లో తొండి. కానీ కలెక్షన్లలో మాత్రం 2020
- కేసీఆర్ టెస్టు, వన్ డే, 2020 ఏదైనా అద్భుతంగా ఆడుతడు
- డిసెంబర్ 9, 2009 ప్రకటన వచ్చిందంటే కేసీఆర్ దీక్ష ఫలితం
- ఆయన దీక్ష చేయకుంటే ఈనాడు తెలంగాణ ప్రకటన వచ్చేదా?
- తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేసీఆర్ పుట్టిన రోజు వేడుకల్లో మాజీ మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): కేసీఆర్ జన్మదినం రాష్ట్ర ప్రజలందరికీ పండుగ దినం. కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు, ఒక నాయకుడు కాదు, నాలుగు కోట్ల ప్రజల భావోద్వేగం. కేసీఆర్ 1954లో పుట్టారు. ఆయన పుట్టిన రెండేళ్లకే ఉన్న తెలంగాణను ఆంధ్రలో కలిపింది ఆనాటి కాంగ్రెస్ పార్టీ. 1969లో మలి దశ తెలంగాణ ఉద్యమం వచ్చిన నాడు కేసీఆర్ వయస్సు 16 ఏండ్లు. 16 ఏండ్లలోనే జై తెలంగాణ అంటూ ఉద్యమంలో పాల్గొన్నడు.

కేసీఆర్ సహా తెలంగాణ వాదులు ఇష్టం ఉన్నా లేకున్నా ఆంధ్ర పాలకుల పార్టీల్లో పని చేశారు. కేసీఆర్ కూడా తెలుగుదేశంలో పని చేశారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ప్రశ్నిస్తూ వచ్చారు. అన్ని భరించారు. తెలంగాణ బాగు పడాలంటే రాష్ట్ర ఏర్పాటు తప్ప మరొక దారి లేదని బయటికి వచ్చారు. కరెంట్ బిల్లులు పెంచితే తెలంగాణ ప్రజలకు ఉరితాడు అయిదని చెప్పిండు. వందలు, వేల గంటల మేథోమదనం తర్వాత తెలంగాణ ఉద్యమానికి కేసీఆర్ శ్రీకారం చుట్టారు.

ఎవరు జై తెలంగాణ అన్నా పదవి కోసమే అని నాడు అపవాదు ఉండేది. 1969 నుంచి 2001 మధ్య అనేక మంది జై తెలంగాణ అని ఉద్యమం ప్రారంభించి, పదవి రాగానే మధ్యలో వదిలి పెట్టారు. దాని వల్ల ప్రజల్లో అపనమ్మకం కలిగింది. ఆ అపవాదును తొలగించడానికి

మిగతా 2లో..



# మోదీ, రాహుల్‌ది ఏ కులమతమైతే మాకేంది?

- బీసీలకు న్యాయం జరగడమే మాకు ముఖ్యం
- కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి నాటకాలు
- బీసీ అంశం నుంచి దృష్టి మరల్చడానికి కుట్రలు
- ఆ రెండు పార్టీల కుట్రలు తెలంగాణలో నడవవు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్/ ఎర్రవల్లి,ఫిబ్రవరి 17 (వార్తావేదిక సూర్య): బీసీ కులగణన, రిజర్వేషన్ల పెంపు అంశాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి కుట్ర చేస్తున్నాయని, ఆ రెండు జాతీయ పార్టీలు కలిసి రాజకీయ నాటకానికి తెరతీశాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా 2లో..

## భట్టి సమక్షంలో సిఇజిఐఎస్ ఫౌండేషన్‌తో
# అవగాహన ఒప్పందం



హైదరాబాద్, ఫిబ్రవరి 17 (వార్తావేదిక సూర్య): 2019-2024 మధ్య జరిగిన సహకారాన్ని కొనసాగిస్తూ, తెలంగాణలో డేటా ఆధారిత పాలనను బలోపేతం చేయడం మరియు ప్రజా పాలన వ్యయాల పనితీరును మెరుగుపరచడంలో భాగంగా ఈరోజు రాష్ట్ర సచివాయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమక్షంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ అధికారులు, సిఇజిఐఎస్ ఫౌండేషన్ తో రాబోయే ఐదు సంవత్సరాలకు గాను అవగాహన ఒప్పందాన్ని పునరుద్ధరించారు.ఈ సమావేశం సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఉప ముఖ్యమంత్రి కార్యా లయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణారావు, ప్రణాళికా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సెంటర్ ఫర్ ఎఫెక్టివ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియన్ స్టేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ కార్తీక్ మురళీధరన్, ప్రాజెక్టు డైరెక్టర్ హరినారాయన్, ప్లానింగ్ డైరెక్టర్ ఓం ప్రకాష్‌లు అవగాహన ఒప్పందంపై సంత కాలు చేశారు.సిఇజిఐఎస్ ప్రాథమికంగా రాష్ట్ర ఆదాయం పెంచడంలో విశ్లేషణా త్మక మద్దతు అందిస్తుంది. అంతేకాకుండా, సిఇజి ఐఎస్ విద్యుత్ వినియోగ సమర్థతను విశ్లేషించడంలో

మిగతా 2లో..




## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

- దూరజ్పల్లి జాతరలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- సమ్మక్క-సారక్క తరువాత అంతటి ప్రాశస్త్యం కలిగిన జాతర.
- చారిత్రాత్మక సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఆధ్యాత్మిక వారసత్వానికి పెద్దగట్టు జాతర పెట్టింది పేరు
- 30 లక్షలకు పై చిలుకు భక్తులు హాజరు

నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 17. (వార్తా వేదిక సూర్య): తెలంగాణా సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దగట్టు జాతర ప్రతీక అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్రంలో సమ్మక్క-సారక్క తరువాత దూరాజపలి పెద్దగట్టు జాతర అంతటి ప్రాశస్త్యం కలిగిందన్నారు. చరిత్రాత్మక సంప్రదాయాల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సూర్యపేట జిల్లా చివ్వేంల మండలం పెద్దగట్టు మీద జరుగుతున్న లింగమంతుల జాతరను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం ఉదయం దర్శించుకున్నారు.

ఆలయకమిటీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఆలయప్రాంగణంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భక్తులతో కలిసి భేరి మ్రోగించారు.అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంట రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్

మిగతా 2లో..

## రెండు పార్టీలకు
# ఓట్లు అడిగే ముఖం లేదు

- మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్

నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 17 (వార్తావేదిక సూర్య): ఎంఎల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడలో ప్రెస్ మీట్ నిర్వహించిన ఎంపీ ఈటల రాజేందర్, అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సైదిరెడ్డి, బేతి సుభాష్ రెడ్డి, సునీత రెడ్డి తదితరులు.

కాంగ్రెస్,బిఆర్ఎస్ రెండు పార్టీలకు ఓట్లు అడిగే ముఖం లేక, అభ్యర్థులను పెట్టే దమ్ములేదని మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు.సోమవారం నల్లగొండలో పలు ప్రైవేట్ కాలేజీల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనిరుద్యోగసమస్యపరిష్కరించకుండా,యువతను దేశాభివృద్ధిలో బాగం చేయకుండా ముందుకు పోలేమని మోదీ తపన పడుతున్నారన్నారు. అందుకే ప్రభుత్వ స్కూల్స్‌తో పాటు,ప్రైవేట్ పాఠశాలల్లో కూడా ల్యాబ్ లను



ఏర్పాటుకు నిధులు అందిస్తున్నారని తెలియజేశారు. ఉద్యోగులు కల్పించే కంపెనీలకు రాయితీలు ఇస్తున్నారని చెప్పారు.

అబ్దుల్ కలాం ను అవమానించిన అమెరికా స్థాయి నుండి మోడీని గౌరవించిన తీరును మనం చూస్తున్నాం, ఇది మోదీ విజయం అన్నారు. ఇప్పుడు స్కాములు లేవు,మంత్రులు జైళ్లకు పోవడం లేదు,సుపరిపాలన అందిస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మరికొన్ని సీట్లు ఇస్తే బాగుండు అనే భావన ప్రజల్లో బలంగా పెరిగిందన్నారు. మహారాష్ట్ర, హర్యానా, డిల్లీలో బీజేపీని గెలిపించారన్నారు. ప్రశాంతత,

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు
యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్,
యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల,
సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు
మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# రెండు పార్టీలకు ఓట్లు అడిగే ముఖం లేదు

(మొదటి పేజీ తరువాయి)

సుస్థిరత,గొప్ప ఆర్థిక వ్యవస్థ కావాలన్న సంస్కృతి సంప్రదాయం కాపాడాలన్నారు. మన గౌరవం పెరగాలన్నా మోడీని మళ్లీ గెలిపించాలని ప్రజలను కుంటున్నారని తెలిపారు. టీచర్లకు అన్నివేళలా అండగా ఉండేది బీజేపీనని,317 జీఓ కి వ్యతిరేకంగా కొట్లాడింది బీజేపీనే.

317 జీఓ వల్ల టీచర్లు ఆత్మహత్యలు చేసుకున్నా కెసిఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. అధికారంలోకి రాగానే మారుస్తా అన్న రేవంత్ సప్పుడు చేయడం లేదన్నారు.పదవీవిరమణ డబ్బులు రావాలంటే 10 శాతం లంచం ఇవ్వాల్సిన దుస్థితి నెలకొందని,దాచుకున్న డబ్బులు ఇచ్చే దిక్కులేదన్నారు.

ఐదు డి.ఏ లు పెండింగ్,371 బాధలు పోలేదు,రిటైర్మెంట్ బెనిఫిట్స్,విద్య నాశనం అయ్యిందని అన్నారు.ప్రైవేట్ కాలేజీలో ఫీజు రీఎంబర్స్మెంట్ కెసిఆర్ మూడేళ్లు,రేవంత్ ఇప్పుడు సంవత్సరన్నరగా పెండింగ్ పెట్టారని పేర్కొన్నారు. డబ్బులు విడుదల చేయమంటే రేవంత్ సెటిల్మెంట్ కి రమ్మంటున్నారట,ఇంతకంటే నీచం ఏమన్నా ఉందా.. అని ప్రశ్నించారు.

నల్లగొండలో 13 కాలేజీల్లో,10 మూతపడ్డాయని,కాలేజీలు నడపలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు.బీజేపీ సర్కార్ కూడా వస్తేనే రాష్ట్రం అప్పులు తీరతాయని,విద్య, వైద్యం బాగుపడుతుందని చెప్పారు. పులి సరోత్తం రెడ్డి మాట్లాడుతూ ఈమధ్య వేల మంది పదవీ విరమణ పొందారని, ఒక్కరికీ బెనిఫిట్స్ అందలేదని తెలిపారు.సీపీఎస్ రద్దు ప్రస్తావన లేదన్నారు.20 వేల మంది సమగ్ర శిక్ష అభియాన్ వారి సమస్యలు పరిష్కారం చేస్తానని,మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి వారు ధర్నా చేస్తే కనీసం పట్టించుకోవడం లేదని విమర్శించారు.గురుకుల, కస్తూర్బా పాఠశాలలో సమస్యలు తీర్చలేదన్నారు.8 వేల కోట్లు ఫీజు రీ ఎంబర్స్మెంట్ బాకీలు విడుదల చేయడం లేదని పేర్కొన్నారు.నన్ను గెలిపిస్తే సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామని హామీ ఇస్తున్నాన్నారు. ఈ సమావేశంలో భాజపా జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు సైదిరెడ్డి, సుభాష్ రెడ్డి,సునీత రెడ్డి తదితరులున్నారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

(మొదటి పేజీ తరువాయి)

రమేష్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ నరసయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,కొప్పుల వేణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ16 వ శతాబ్దంలో మొదలైన ఈ జాతర పురాతన సంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబింప చేస్తుందన్నారు. అటువంటి ఆధ్యాత్మికత ఉట్టిపడేలా జరిగేలా రెండేళ్ళకు ఒక



మారు జరుగుతున్నఈ జాతరకు భక్తులకు మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇచ్చిందన్నారు.అందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతరను పురస్కరించుకుని ఐదు కోట్లు కేటాయించిన విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు.

రాష్ట్రం నలుమూలల నుండి మాత్రమే కాకుండా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుండి 30 లక్షల పై చిలుకు భక్తులు ఈ పూజలలో పాల్గొంటారని అంచనా వేస్తున్నామన్నారు.

అందుకు తగినట్లుగానే మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ట్రాఫిక్



నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని నియమించామన్నారు.

ఈ సందర్భంగా తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, వైద్య సహాయం, భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.

భక్తుల రాకపోకలతో పాటు వారి అవసరాల కోసం ప్రత్యేక పర్యవేక్షణ పెట్టడంతో పాటు తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలు, వైద్య శిబిరాలు, క్యూ నిర్వహణ వ్యవస్థలను సమర్థంగా అమలు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. “లక్షలాది భక్తులు జాతరకు వచ్చారు, వారికికట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామన్నారు. వాహనాల రద్దీతో ట్రాఫిక్ అంతరాయం కలుగ కుండా ఉండేందుకు గానుహైదరాబాదు-విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేశారన్నారు. అదనపు పోలీస్ సిబ్బందితో పాటు పర్యవేక్షణనిమిత్తం సి సి కెమెరాలు ఏర్పాటుచేశారన్నారు

భక్తుల అధిక రద్దీని దృష్టిలో ఉంచుకొని కఠిన ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేశారు. విజయవాడ వెళ్ళే వాహనాలను నర్కట్‌పల్లి, మిర్యాలగూడ, కోదాడ మార్గం ద్వారా మళ్లించారు, అలాగే విజయవాడ నుండి హైదరాబాదుకు వచ్చే వాహనాలను కోదాడ, మిర్యాలగూడ, నల్గొండ మార్గం ద్వారా మళ్లించారన్నారు. భారీ వాహనాలను జాతర ప్రాంగణానికి సమీపంలో నిలిపివేయకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

ఆరోగ్యపరంగా అత్యవసర చికిత్సల నిమిత్తం ప్రత్యేక వైద్య బృందాలతో పాటు అత్యవసర వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారన్నారు. తాగునీటి సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్లు మరియు శుభ్రత కోసం ప్రత్యేకించి పారిశుద్ధ్య కార్మికులను నియమించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# రేవంత్ ఆడుతున్నది తొండి మ్యాచులు

మొదటి పేజీ తరువాయి..

మూడు పదవులను గడ్డి పోచలుగా త్యజించారు. తెలంగాణ ప్రజల్లో నమ్మకం కల్పించారు కేసీఆర్.

డిప్యూటీ స్పీకర్ పదవి, కార్యదర్శి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిండు. కేసీఆర్ మీద సంపూర్ణమైన విశ్వాసం ఉందని నాడు ప్రొఫెసర్ జయశంకర్ రావు అనేవారు. ఎంతో మంది మేధావులు కేసీఆర్ మీద విశ్వాసం ఉంచారు. ఆ నమ్మకాలను కేసీఆర్ నిలబెట్టిండు.

2001 నుంచి కేసీఆర్ తో పని చేసే అదృష్టం నాకు దొరికింది. తెలంగాణ కోసం ఎంతో శ్రమించారు. ఎన్నో బాధలు అనుభవించారు. ఉద్యమ సమయంలో వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. రకరకాలుగా బదనాం చేసేవారు. మొండి ధైర్యంతో పోరాటం చేసిండు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిండు. దట్ ఈజ్ కేసీఆర్. పదవులకు ఆశపడినా, కుంగిపోయినా, వెనక అడుగు వేసినా ఈరోజు మన తెలంగాణలో మనం ఉండే వాళ్లం కాదు.

తెలంగాణ వచ్చిందంటే అది కేసీఆర్ మొండి పట్టుదల, పోరాటం వల్లే. ఫిబ్రవరి 17 ఎంత ముఖ్యమో, నవంబర్ 29 కూడా అంతే ముఖ్యం. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో, అయితే తెలంగాణ జైత్ర యాత్ర లేదంటే నా శవయాత్ర అని చెప్పి ఆమరణ దీక్షకు దిగిండు. గాంధీజీ సత్యాగ్రహం, పొట్టి శ్రీ రాములు ఆమరణ దీక్ష చూసాం. కేసీఆర్ ప్రాణ త్యాగానికి సిద్ధమై ఢిల్లీ పీఠాన్ని కదిలించారు. డిసెంబర్ 9, 2009 ప్రకటన వచ్చిందంటే కేసీఆర్ దీక్ష ఫలితం. ఆయన దీక్ష చేయకుంటే ఈనాడు తెలంగాణ ప్రకటన వచ్చేదా? దీక్ష విరమించండి, మేము తెలంగాణ ప్రక్రియ ప్రారంభిస్తామని చిదంబరం ఫోన్ చేస్తే, కేసీఆర్ వినలేదు.

తెలంగాణ ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన వస్తేనే దీక్ష విరమిస్తానని భీష్మించుకున్నడు కేసీఆర్. అప్పటికే 11 రోజులు అయ్యింది. ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింది. కానీ పట్టుదల మాత్రం వదలలేదు. మీరే రాసి పంపండి అంటే, జయశంకర్ స్వహస్తాలతో రాసి ఢిల్లీకి పంపితే, దాన్నే చిదంబరం ఢిల్లీ నుంచి అనౌన్స్ చేసిండు. అట్ల తెలంగాణ తెచ్చుకున్నం. తెలంగాణ తేవడమే కాదు, తెలంగాణను కన్నబిడ్డ లెక్క చూసుకున్నడు కేసీఆర్

పదేండ్లలో కన్న బిడ్డ లాగా తెలంగాణను తీర్చిదిద్దారు.

తాగు నీరు, సాగు నీరు, విద్యుత్... అన్ని రంగాల్లో తెలంగాణను అద్భుతంగా తీర్చిదిద్దారు. దేశానికి రోల్ మోడల్ గా చేశారు.కేసీఆర్ కు తెలంగాణకు ఉన్న బంధం తల్లి బిడ్డల బంధం, పేగు బంధం. 2020 మ్యాచులు ఆడుతున్న అని రేవంత్ అంటున్నడు. ఆయన ఆడుతున్నది తొండి మ్యాచులు. పైసల కోసం ఆడుతున్న మ్యాచులు. నీ మాటల్లో తొండి, హామీల అమల్లో తొండి. కానీ కలెక్షన్లలో మాత్రం 2020. దీపం ఉండంగనే ఇళ్లు సక్కబెట్టుకోవాలని సదురుకుంటున్నవు. కేసీఆర్ టెస్టు, వన్ డే, 2020 ఏదైనా అద్భుతంగా ఆడుతడు.

ఎప్పుడు ఏది ఆడాల్నో కేసీఆర్ కు బాగా తెలుసు. అవసరం అయితే డిఫెన్స్ ఆడుతడు, అవసరం అయితే సిక్స్ లు కొడుతడు.

తెలంగాణ ప్రజలు ఏడికిపోయినా మళ్లీ కేసీఆర్ రావాలంటున్నరు. కూలీ పని చేసుకునే వాళ్ల దగ్గర నుంచి రోడ్ల మీద పోయే పిల్లల వరకు అందరూ కేసీఆర్ రావాలి అంటున్నారు. రేవంత్ పాలన బాగోలేదని తిడుతున్నరు. ఓటమి విజయానికి నాంది అంటరు. భవిష్యత్తులో మరో మూడు టర్ములు గెలవడానికి ఇది నాంది కాబోతుంది.

అందరూ కేసీఆర్ వైపు చూస్తున్నరు. ఒకడు తెచ్చినం అంటడు, ఇంకొకడు ఇచ్చినం అంటడు. కానీ తెలంగాణ వచ్చిందంటే, ఢిల్లీ కదిలిందంటే దానికి కారణం కేసీఆర్. కారణజన్ముడు కేసీఆర్.

# భట్టి సమక్షంలో సిఇజిఐఎస్ ఫౌండేషన్‌తో అవగాహన ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

కూడా ప్రభుత్వానికి మద్దతు ఇవ్వనుంది, దీనిలో భాగంగా సరఫరా వ్యయాన్ని తగ్గించడం, పవర్ పర్చేస్ అగ్రిమెంట్ల సమర్థతను పెంచడం, చివరి వినియోగదారుల కోసం సమర్థవంతమైన విద్యుత్ వినియోగం అందించదానికి తోడ్పడనుంది. 2019 నుండి, సిఇజిఐఎస్ ఫౌండేషన్ తెలంగాణ ప్రభుత్వ ప్లానింగ్ మరియు ఆర్థిక విభాగాలతో పాటు విద్య, మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమం, వ్యవసాయం తదితర విభాగాలతో కలిసి, పాలన పరిష్కారాలను రూపొందించి, సమర్థవంత మైన పాలనను బలోపేతం చేయడంలో సహకరించింది.సిఇజిఐఎస్ ఫౌండేషన్ ప్రస్తుతం తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీ, అస్సాం ప్రభుత్వాలతో మరియు కొన్ని భారత ప్రభుత్వ సంస్థలతో సహకరించి పెద్దఎత్తున పాలన సంస్కరణలను తీసుకురావడంలో సహాయపడుతోంది. ఈ క్రమంలో రాబోయే ఐదు సంవత్సరాలు సంయుక్తంగా పనిచేయాలని ఆర్థిక ప్రణాళిక శాఖ అధికారులు CEGIS బృందం సభ్యుల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.

# ఏపీపై కేంద్రానికి ఫిర్యాదు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని సీఎం ఆదేశించారు. వెంటనే సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని జిల్లాల వారిగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని చెప్పారు. నాగార్జున సాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టు పంటలు, నీటి విడుదల పై ఆయా జిల్లాల కలెక్టర్లు సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్ల తో వెంటనే సమీక్ష లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రాజెక్టులు, కాల్వలు, ఆయకట్టులో పంటలు, నీటి విడుదల తీరును కలెక్టర్ల స్వయంగా పరిశీలించాలని సూచించారు. నిర్ణీత ఎజెండాను ఖరారు చేసుకొని అన్ని జిల్లాల కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి, తగిన ఆదేశాలు జారీ చేయాలని ముఖ్యమంత్రి సీఎస్ శాంతికుమారిని ఆదేశించారు.

శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి కృష్ణా జలాల వినియోగించుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. నిర్ణీత కోటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా అడ్డుకట్ట వేసేందుకు టెలిమెట్రీ విధానమే పరిష్కారమని సీఎం స్పష్టం చేశారు. టెలిమెట్రీ విధానం అమలుకు అయ్యే ఖర్చులో సగం నిధులను చెల్లించేందుకు ఏపీ ప్రభుత్వం ముందుకు రావటం లేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకు వచ్చారు.

టెలిమెట్రీ విధానం అమలుకు అవసరమైన నిధులన్నీ ముందుగా మన ప్రభుత్వమే చెల్లిస్తుందని, వెంటనే టెలిమెట్రీ అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వెంటనే కేఆర్ఎంబీకి లేఖ రాయాలని సీఎం ఇరిగేషన్ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాను ఆదేశించారు. నీటి వాటాల పంపిణీ, నీటి వాటాల వినియోగాన్ని లెక్కించే బాధ్యత కేంద్ర జల సంఘంపైనే ఉందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

నిర్ణీత వాటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ఏపీ ఏకపక్షంగా నీటిని తరలించే విషయంపై వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుందని సీఎం ఆరా తీశారు. దరఖాస్తు చేసిన కుటుంబాలే మళ్లీ మళ్లీ చేస్తున్నాయని, అందుకే రద్దీ ఉంటుందని అధికారులు వివరణ ఇచ్చారు. వెంటనే కార్డులు జారీ చేస్తే ఈ పరిస్థితి తలెత్తేది కాదని, ఆలస్యం చేయకుండా వెంటనే కొత్త కార్డులు జారీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే కార్డుల కోసం దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో ముందుగా కార్డులను జారీ చేయాలని చెప్పారు. కోడ్ ముగిసిన తర్వాత అన్ని జిల్లాల్లో కొత్త కార్డులు ఇవ్వాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి పౌర సరఫరాల విభాగం తయారు చేసిన పలు డిజైన్లను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పరిశీలించారు.

# మోడీకి ధీటైన లీడర్ ఈ దేశంలోనే లేడు

- 30ఏళ్ల వరకు బీజేపీ ని దింపే నాయకుడే లేదు
- అక్కడా.., ఇక్కడా బీజేపీ సర్కార్ ఉంటేనే అభివృద్ధి
- తెలంగాణలో కాషాయ జెండా ఎగరేద్దాం
- ముసాపేటలో పార్టీ కార్యకర్తలకు ఎంపీ. డికె అరుణ దిశా నిర్దేశం
- దేవరకద్ర నియోజకవర్గం మూసాపేటలో బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం
- పాల్గొన్న జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ దోకూరి పవన్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రశాంత్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు
- ఎంపీ. డికె అరుణ సమక్షంలో బీజేపీ లో చేరిన మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ సీనియర్ లీడర్ భాస్కర్ చంద్ర 100 మంది ఆయన అనుచరులు



**దేవరకద్ర,(వార్త వేదిక సూర్య):** మోదీకి పోటీ ఎవరు? వచ్చే 30ఏళ్ల వరకు బీజేపీ ని దింపే నాయకుడే లేదు. ప్రతిపక్షాల్లో మోడీకి ధీటైన లీడర్ ఈ దేశంలోనే లేదు.తెలంగాణలో బీజేపీ అధికారంలో రావ డమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలి. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారం లోకి రావాల్సిన అవసరం ఉన్నది. కాంగ్రెస్ మోసం చేసిందని మరో సారి బీఆర్ఎస్‌కు ఓటేస్తే మోస పోతారు. అక్కడా.., ఇక్కడా బీజేపీ సర్కార్ ఉంటేనే అభివృద్ధి. ప్రజల్లోకి ఆ విషయాన్ని తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదే.

రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మనకోసం, మన పిల్లల భవిష్యత్ కోసం బీజేపీని గెలిపించుకోవాలి. పేద ప్రజల అభివృద్ధి కోరుకునే వ్యక్తి మన ప్రధాని మోదీ. అందుకే మూడో సారి మోదీని ప్రధానిగా దేశ ప్రజల గెలిపించారు. తెలంగాణ బీజేపీకి ఇంత ఆదరణ వచ్చిందంటే ఆది ప్రధాని మోదీ వల్లే.

నమ్మి ఓట్లేస్తే కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు. pm అవాస్ యోజన కింద కేంద్రం నిధులు ఇస్తే ఇదిరమ్మ ఇళ్ల పేరు పెడతారా? ఆ ఇళ్లకు ఇస్తున్న రూ.5 లక్షలలో 75% కేంద్రానివే. అబద్దాల మీద కాదు ప్రజల విశ్వాసం గెలవాలని మా ప్రధాని మోదీ చెప్పారు. డబు ల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యం అని ఎన్నికల్లో మేము చెప్తే నమ్మలేదు. కానీ కాంగ్రెస్ మాటలు నమ్మి ఇవాళ మోసపోయారు.

బీజేపీని గెలిపిస్తేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం.మా పాలన రోల్ మోడల్ అంటూ మహారాష్ట్ర ఢిల్లీకి వెళ్లి గప్పాలు కొట్టినా ప్రజలు నమ్మలేదు. అందుకే మహారాష్ట్ర లో, ఢిల్లీలో కాంగ్రెస్ కు ప్రజలు గుండు సున్నా ఇచ్చారు. కాంగ్రెస్ కు ఓట్లు సీట్లు కావాలి, ప్రజల అవసరాలు, అభివృద్ధితో పని లేదు. అందుకే ఎన్నికలు వచ్చినప్పుడల్లా కాంగ్రెస్ కొత్త డ్రామాలు ఆడుతుంది. గతంలో మతాల మధ్య గొడవలు పెట్టారు., ఇప్పుడు కులగణన అంటూ కాంగ్రెస్ కులాల మధ్య చిచ్చు పెడుతోంది .

# మోదీ, రాహుల్‌ది ఏ కులమతమైతే మాకేంది?

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీవి ఏ కులం, ఏ మతం అంటూ రెండు పార్టీల నాయకులు పరస్పర రాజకీయ విమర్శలు చేసుకోవడం తప్ప బీసీల గురించి కనీసం ఆలోచించడం లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లోని నందినగర్ వీరాంజనేయ స్వామి వారి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. అనంతరం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి గ్రామస్థులు చేపట్టిన యాగంలో పాల్గొన్నారు.

ఎర్రవల్లిలో విలేకరులతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ లకు ఎమ్మెల్సీ కవిత గట్టి కౌంటర్ ఇచ్చారు. బీసీ అంశాన్ని దృష్టి మరల్చడానికి కాంగ్రెస్, బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయని ధ్వజమెత్తారు. కుల సర్వేలో బీసీల తప్పుడు లెక్కల చర్చను పక్కదోవపట్టించడానికి మోదీ బీసీనా కాదా అన్న చర్చకు సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని, దాంతో రాహుల్ గాంధీది ఏ మతమని కేంద్ర మంత్రి బండి సంజయ్ అంటున్నారని గుర్తు చేశారు. వీళ్లు వాళ్లను, వాళ్లు వీళ్లను తిడుతూ వాళ్లిద్దరు ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. మోదీ బీసీ అయితేంది కాకపోతేంది ?

రాహుల్ గాంధీ ఏ మతమైతే మాకేంది ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల జనాభాను సరిగ్గా లెక్కబెట్టాలన్నదే తమ డిమాండ్ అని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ అసెంబ్లీలో బిల్లు పెట్టాలి... బీజేపీ కేంద్రంలో దాన్ని ఆమోదించాలని, ఇవి చేయకుండా మోదీ, రాహుల్ కులమతాల గురించి ప్రజలకు ఎందుకు ? అని నిలదీశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి ప్రజలను అవమానిస్తున్నాయని, తెలంగాణ చాలా రాజకీయ కుట్రలు చూసింది... ఆ రెండు పార్టీల కుట్రలు ఇక్కడ నడవవని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి వంకర టింకర మాటలు మాట్లాడి ప్రజలను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు.

ఇప్పటి వరకు ఏ ఒక్క అంశానికి, సమస్యకు ఇప్పటి వరకు సీఎం రేవంత్ రెడ్డి పరిష్కారం చూపలేదని,14 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు నరకం చూపించిందని విమర్శించారు. తన ప్రాణాన్ని పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు కేసీఆర్ అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా కేసీఆర్ ను తలవని గుండెలేదని, ప్రతీ ఒక్కరు కేసీఆర్ జన్మదినం సందర్భంగా పూజలు చేస్తున్నారని తెలిపారు. ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారు కాబట్టే కేసీఆర్ ను ప్రజలు ఆరాధిస్తున్నారని చెప్పారు. అందరి ఆశీర్వాదంతో మరింత శక్తియుక్తులతో కేసీఆర్ సమాజాన్ని ముందుకు తీసుకెళ్తారని చెప్పారు.

# బీఆర్ఎస్ ఆఫీసులో ఘనంగా కేసీఆర్ జన్మదిన సంబురం

(మొదటి పేజీ తరువాయి)

శాసనమండలిలో ప్రతిపక్ష నాయకులు మధుసూదనాచారి, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మాజీమంత్రులు హరీష్ రావు లు ఎమ్మెల్సీ మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, సత్యవతి రాథోడ్, రాజ్యసభ సభ్యులు రవిచంద్ర, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, RS ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ ఎంపి కవిత, తెలంగాణ భవన్ ఇంచార్జి రావుల చంద్రశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ యువనేత తలసాని సాయి కిరణ్ యాదవ్ తదితరు లతో కలిసి కట్ చేశారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కేసీఆర్ ఆధ్వర్యంలో



తెలంగాణ ఉద్యమం, రాజకీయ నేపథ్యాన్ని వివరించేలా ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన, వీడియో ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలం గాణ ఉద్యమం, తెలంగాణ ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించే వీడియోను నేతలు ఎంతో ఆసక్తితో తిలకించారు. కళాకారుల ఆటపాట ఆహుతులను ఆకట్టుకుంది.

జన్మదిన వేడుకలకు వివిధ నియోజకవర్గాల ఇంచార్జి లు, మాజీ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, రజిని, గజ్జెల నాగేష్, కార్పొరేటర్ లు, మాజీ కార్పొరేటర్ లతో పాటు నగరం నుండే కాకుండా రాష్ట్రంలో ని వివిధ ప్రాంతాల నుండి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

# రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది



**- మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్**

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

గండిపేట్(వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పది సంవత్సరాలు ఎవరు కూడా చేయలేని విధంగా అభివృద్ధి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందని మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.వెంకటేష్ అన్నారు. కేసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకోని లక్ష్మిగూడలోని ప్రాథమిక పాఠశాలలో కేక్‌కట్ చేసి విద్యార్థులకు పండ్లు, వాటర్ బాటిల్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో ఉపాధి పథకాలు ప్రజల మేలుకోరి రైతు బంధువు, వృద్ధాప్య, ఒంటరి మహిళ, వికలాంగులు, వితంతువులు, కళ్యాణలక్ష్మి, రైతు బంధు, రైతు భీమా ఇలా చెప్పుకుంటూ పోతే మన తెలంగాణ రాష్ట్ర అభివద్ధి కూడా ఎవరు కూడా చేయలేని విధంగా చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కుక్కలు చింపిన ఇస్తరాకులాగా తెలంగాణను తయారు చేస్తున్నారన్నారు.

మళ్లీ సారే రావాలి సారే కావాలి అని నినాదంతోటి రాబోయే రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్‌కి మంచి రోజులు వస్తాయి కాబట్టి ప్రజలకు నాణ్యమైన కరెంటు, మంచినీరు, నాణ్యమైన విద్య, వైద్యంతో పాటు ఇంకో ఎన్నో తెలంగాణ ప్రజలకు సేవ చేయాలన్న తపనతో ప్రజల ముందుకు ప్రతి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల ముందుండి ప్రజలకు ఎం కావాలో ఎం కోరుకుంటున్నారని తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్‌యాదవ్, రాజేష్‌యాదవ్, అరుణ్‌ముదిరాజ్, ఈశ్వర్ నేత, సురేష్, భాస్కర్ నేత, కార్తీక్‌ముదిరాజ్, మల్లేష్, అశోక్‌కుమార్, రాజు, రాయుడు, శ్రీకాంత్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌కు కేసిఆర్ కంటే ఆయన బ్యానర్లు చూస్తూనే భయం చుట్టుకుంటుంది....

ప్రజల ముందు ఉండి వారికి సంక్షేమాన్ని, అభివృద్ధిని అందించేందుకు ప్రతి బీఆర్ఎస్ నాయకుడు, కార్యకర్త ఉండాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిలు అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు వారిని కలిశారు. ఈ సందర్భంగా ప్రజలు ఏమి కోరుకుంటున్నారో తెలుసుకోని వారికి కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని మైలార్‌దేవ్ పల్లి డివిజన్ నాయకులకు తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకోని లక్షల రూపాయల ఖర్చు పెట్టి బ్యానర్లు వేస్తే తెల్లవారుజామున వచ్చే దొంగల్లా తెల్లవారకముందే చించి వేయడం జరిగిందన్నారు. దీనిబట్టి చూస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ కంటే కెసిఆర్ బ్యానర్లు చూస్తూనే భయం చుట్టుకుదని అర్థమవుతుందన్నారు. ఎక్కువ రోజులు ఈ తుగ్లక్ పాలన ఎక్కువ రోజులు నడవదని మీ పార్టీ నాయకులే మిమ్మల్ని ఇంటికి పంపే రోజు దగ్గర్లోనే ఉంది గుర్తుపెట్టుకోండి రాబోయే రోజులలో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారన్నారు. రాజేంద్రనగర్ ఇన్చార్జ్ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి మండిపడ్డారు రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజల తరఫున తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ బ్యానర్లు చింపిన వారిపై తగిన చర్య తీసుకోవాలని మైలార్ దెవ్ పల్లి సిఐ కి తెలియజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ కురుమ,నోముల రాము యాదవ్, రాఘవేందర్ యాదవ్, రాజేష్ యాదవ్, అరుణ్ ముదిరాజ్, ఈశ్వర్ నేత , సురేష్, భాస్కర్ నేత, కార్తీక్ ముదిరాజ్, మల్లేష్, అశోక్ కుమార్, రాజు, రాయుడు, శ్రీకాంత్, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి ఎమ్మెల్సీల గెలుపుతోనే గ్రాడ్యుయేట్, టీచర్ సమస్యల పరిష్కారం

**పెద్ద శంకరంపేట బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్..**

పెద్ద శంకరంపేట (వార్త వేదిక సూర్య) ఫిబ్రవరి 17
ఈనెల 27 తేదీన జరుగనున్న గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్కా కొమరయ్యలను మొటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి పెద్ద శంకరంపేట మండల అధ్యక్షుడు కోణం విట్టల్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.. ప్రచారంలో భాగంగా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్ల ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించారు.. ఈ సందర్భంగా కోణం విఠల్ మాట్లాడుతూ డిగ్రీలు పూర్తిచేసుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న గ్రాడ్యుయేట్స్ సమస్యల పరిష్కారం కావాలంటే అంజిరెడ్డిని గెలిపించుకోవాలని కోరారు.. ఉపాధ్యాయుల సమస్యల్లో ఉన్నారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్యను గెలిపిస్తే





వాటి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు.. దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపరచడానికి బిజెపిని గెలిపించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు బొగడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు..





# మహిళలు చదువుకుంటేనే సమాజం బాగుపడుతుంది

గండిపేట్(వార్త వేదిక సూర్య): మహిళా విద్య-సమాజ అభివృద్ధికి కీలకం అని సేవా భారతి పర్యవేక్షకురాలు స్రవ్వ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని సేవా భారతి ఆధ్వర్యంలో కిశోరి వికాస్ యోజన పేరిట 30 కేంద్రాలు ఏర్పాటు చేశారు.

వీటిని 30 మంది నిర్వహకులు, 9 మంది పరిరవేక్షకుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉచిత విద్యాబోధనను అందదించేందుకు ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు ఈ కేంద్రాలు సేవలు అందిస్తున్నాయన్నారు. మహిళా విద్య-సమాజ అభివృద్ధికి కీలకం అన్నారు. సమాజ అభివృద్ధిలో మహిళా విద్యా ప్రాధాన్యతను గుర్తించామన్నారు.

మహిళలు విద్యావంతులైతే ఒక కుటుంబమే కాదు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందనే దృక్పథంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. చదువు - డ్రాప్ అవుట్ విద్యార్థులకు మౌలిక విద్యతో పాటు, పోటీ పరీక్షలకు ప్రేరేపించే ప్రత్యేక కోచింగ్, సంస్కారం - పిల్లలకు భారతీయ సంప్రదాయాలు, నైతిక విలువలు నేర్పే బాల సంస్కార కేంద్రాల ఏర్పాటు, స్వావలంబన - యువతుల ఆర్థిక స్వాతంత్ర్యం కోసం హస్తకళలు, కంప్యూటర్ శిక్షణ, కుట్టు-దర్జీ విద్య, ఇతర వృత్తిపరమైన కోర్సుల ప్రోత్సాహం, వృత్తి విద్య - కెరీర్ అభివృద్ధికి మార్గదర్శనం, వివిధ రంగాలలో శిక్షణ, ఆరోగ్యం - ఆరోగ్య పరీక్షలు, పోషకాహార అవగాహన, కర్రసాము, నియుద్ధం వంటి సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ సేవా భారతి సంకల్పం - సమాజంలో మార్పు పేదరికం, నిరక్షరాస్యత, అసమానతలను నిర్మూలించి, యువతను బలంగా తీర్చిదిద్దే దిశగా సేవా భారతి అంకితభావంతో ముందుకు సాగుతోంది. కిశోరి వికాస్ యోజన ప్రధాన లక్ష్యాలు ఉన్నాయన్నారు.

కిశోరి వికాస్ యోజన ద్వారా సమాజంలో సుస్థిర మార్పును తీసుకురావడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్ ఫిబ్రవరి 17(వార్త వేదిక సూర్య): భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకుని కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు సీతఫలమండిలోని ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్,పెన్నులు,పండ్లు పంపిణీ చేశారు అనంతరం నామలగుండు లోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఇంకా మంచి ప్రజలకు సేవలందించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు చిలకలగూడ






పార్క్ లో మొక్కలు నాటారు ఈ సందర్భంగా కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల సోమవారం మాట్లాడుతూ కేసీఆర్ గారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ప్రజా సేవలో ఉండాలని ఆకాంక్షించారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆయన చేసిన కృషి చరిత్రపుటల్లో లిఖించబడ్డవి.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో,తెలంగాణ పునర్నిర్మాణంలో ఆయన చేసిన కృషి ఎంతో గొప్పది అన్నారు ఆయన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారు కేసీఆర్ గారికి తెలంగాణ తెచ్చిన పేరే ఆకాశమంత ఎత్తున ఉందని ఆ ఎత్తును ఎవరు తగ్గించలేరని అని ఆమె అన్నారు మా నాయకుల తరపున మా తరుపున మా మార్గ నిర్దేశకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గడ్డం అశోక్, సతీష్, రవి,నవీన్, లక్ష్మి,లలిత,విజయ,పింకీ, అనిత,జయ శ్రీ,పద్మ,అర్చన తదితరులు పాల్గొన్నారు.

# సోమాజిగూడ సంపు పనులను ప్రారంభించిన కార్పొరేటర్

సికింద్రాబాద్ ఫిబ్రవరి 17(వార్త వేదిక సూర్య): మాజీ మంత్రి ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ ఆదేశాల మేరకు సోమాజిగూడ డివిజన్ అయ్యప్ప టెంపుల్ నందు రూ:28 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సంపు పనులను సోమవారం స్థానిక కార్పొరేటర్ వనం సంగీత



శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.... ఈ సంపు ఏర్పాటు చేయడంతో బిఎస్ మక్త, హరిగేట్, కుందన్ బాగ్, హుస్సేన్ నగర్ లో ఉన్నటివంటి డ్రైనేజ్ సమస్య పూర్తిగా అవుతుందని రానున్న నెల లోపు సంపు నిర్మాణం చేసి మోటార్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సరిత, పద్మ, అక్తర్ స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు మహిళలు పాల్గొన్నారు




# ప్రజావాణికి నాలుగు ఫిర్యాదులు.

గండిపేట్(వార్త వేదిక సూర్య): ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకోని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్ సూచించారు. సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి నాలుగు ఫిర్యాదులు అందినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శానిటేషన్, ఇంజనీరింగ్, విద్యుత్‌కు




సంబంధించిన ఫిర్యాదులు అందాయన్నారు. వాటిని సంబంధిత శాఖలకు పంపించి పరిష్కార మార్గాలను చూపిస్తున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన సర్కిల్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హజరై ఫిర్యాదులు చేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని సత్వరమే పరిష్కారం చేస్తామన్నారు.

# పేద ప్రజల పక్షపాతి కేసీఆర్

గండిపేట్(వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పేద ప్రజల పక్షపాతిగా ఉంటూ వారి అభ్యున్నతే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేశారని బీఆర్ఎస్ నాయకుడు అన్నారు. సోమవారం కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకేలను అందజేసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేశారన్నారు. రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చి దిద్దిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. మరోసారి ప్రజలు సీఎంగా కేసిఆర్‌ను కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చిన బీఆర్ఎస్ విజయం ఖాయమన్నారు. పచ్చబొట్టు వేయించుకున్న కేసీఆర్ అభిమాని ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు రూపా రెడ్డి పాల్గొన్నారు

# బౌద్ధనగర్‌లో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్ ఫిబ్రవరి 17(వార్త వేదిక సూర్య):
తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, తెలంగాణ జాతిపిత, తెలంగాణ రాష్ట్ర సాధకులు, తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలు సోమవారం బౌద్ధనగర్ డివిజన్ పార్క్ పక్కన గల మిల్క్ బూత్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ కంది శైలజ శ్రీకాంత్ పాల్గొని





కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ... కేసీఆర్ తోనే అభివృద్ధి సంక్షేమ పథకాలు సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు అదేవిధంగా మరి ఇంకా ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, తదితరులు పాల్గొన్నారు

# డీఎస్సీ 2008 అభ్యర్థులకు ఉద్యోగాలు

**- ఫలించిన 16 ఏళ్ల కల..**



పెద్ద శంకరంపేట(వార్తా వేదిక సూర్య) ఫిబ్రవరి 17
న్యాయస్థానం ఆదేశాలతో ఎట్టకేలకు 2008లో ఉద్యోగాలు కోల్పోయిన డీఎస్సీ అభ్యర్థులు కాంట్రాక్ట్ పద్ధతిన ఉద్యోగాలను పొందారు.. అభ్యర్థుల పదహారేళ్ల కల నిరీక్షణకు నేటితో మోక్షం లభించింది.. పెద్ద శంకరంపేట మండల విద్యాధికారి డి వెంకటేశం ముగ్గురికి నియామక పత్రాలు అందజేశారు.. మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి నందయ్య గారి సచిన్ కుమార్.. మచ్చడ్ పల్లి శ్రీవాణి.. జుక్కల్ కు కనకధార ను విధుల్లో చేరడానికి నియామక పత్రాలను సోమవారం అందించారు..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలి: కవిడె సురేష్

**వలిగొండ, ఫిబ్రవరి 17 (వార్తా వేదిక సూర్య):** వలిగొండ మండలకేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చి, మండల ప్రజలకు 24 గంటల వైద్యాన్ని అందించాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్, మండల అధ్యక్షులు ద్యానబోయిన యాదగిరి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి సర్వే నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికి మెరుగైన వైద్యసేవలు అందించడమే మా ధ్యేయం అంటుంది, కానీ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో సమస్యలు కోకొల్లోలుగా ఉన్నాయని, సరైన వైద్యం అందక ప్రైవేట్ ఆసుపత్రులను పేదలు ఆశ్రహించి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆరోగ్య కేంద్రానికి రోజు సుమారు 200 మంది పేదలు వైద్యం కోసం వస్తున్నారని, కేవలం 6 బెడ్లకు సంబంధించిన



ఆసుపత్రి కావడం వలన మరియు కేవలం ఇదరు డాక్టర్లు మాత్రమే ఉండటం వలన రోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదేవిధంగా సాయంత్రం 5 గంటలు దాటితే ఈ కేంద్రంలో ఒక్క డాక్టర్ కూడా ఉండకపోవడం, నర్మల్ డెలివరీ మినహా మిగతా అన్నిరకాల ఆపరేషన్స్ చేసే అవకాశం లేకపోవడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని, ఈ ఆసుపత్రిలో ఎక్స్ రే సదుపాయం లేకపోవడం, ల్యాబ్ పరికరాలు లేనందున ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లడంతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని, ఈ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా మార్చి అత్యాధునిక సదుపాయాలు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు బండమీది సుందరయ్య, ఆకుల రాజు మండల నాయకులు లింగస్వామి, నల్లగంటి మల్లేష్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**రామన్నపేట, ఫిబ్రవరి 17 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ జాతిపిత ఉద్యమ రథసారథి బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు



జన్మదినాన్ని పురస్కరించుకొని రామన్నపేట మండల కేంద్రంలో సుభాష్ సెంటర్ వద్ద టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం ఏరియా ఆసుపత్రిలో పేషెంట్ల అందరికీ పండ్లు పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా చంద్రశేఖర రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి ,మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు, బాలగోని నరసింహ, ఎండి అమీర్ ,మాజీ సర్పంచులు రేఖ యాదయ్య, బందెల యాదయ్య, జిల్లా నాయకులు బద్దుల రమేష్ ,ఎస్కే చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ ,నాయకులు బత్తుల వెంకన్న, కూనూరు ముత్తయ్య, మిర్యాల మల్లేశం, లవణం రాము, బాలగోని శివ, రామిని లక్ష్మణ్, బొడ్డు అల్లయ్య, ఎండి అజాస్, పెద్ద బోయిన మురళి, జంగిలి నరసింహ ,ఆవుల శ్రీధర్, జాల అమరేందర్ రెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్షులు బండ శ్రీనివాస్ రెడ్డి, మామిళ్ల అశోక్ ,గర్దాస్ విక్రమ్ ,గుండాల రాంబాబు, పున్న వెంకటేశం, ముక్కామల నరేందర్, మామిళ్ళ కుమార్, రాస వెంకటేశ్వర్లు ,కంచి నరసింహ, గర్దాస్ కరుణాకర్ ,బొడ్డుపల్లి రాజు, గోదాస్ ప్రవీణ్, బొలుగుల కృష్ణ, నక్క నరేందర్ ,నల్ల సైదులు ,కడారి శివ ,లవణం ఉపేందర్, వర్కల రమేష్ ,గట్టు శేఖర్, ఎండి మోసబ్ ,చెరుకు ఉపేందర్, ఎండి అంజద్, పావిరాల నరసింహ, కళ్లెం స్వామి, గణేష్, సాయి ,వినయ్, వెంకటేశం, మల్లయ్య ,శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది.

# మోత్కూరులో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**మోత్కూరు ఫిబ్రవరి 17( వార్త వేదిక సూర్య):** తెలంగాణ ఉద్యమ నేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా మోత్కూరులో బి.ఆర్.ఎస్. యూత్ రాష్ట్ర కార్యదర్శి నేవురి ధర్మేంధర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బి.ఆర్.ఎస్. నాయకులు అంబేత్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి అనంతరం అక్కడి నుంచి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వరకు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ధర్మేంధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లు కేసీఆర్ పరిపాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని..నేడు కాంగ్రెస్ పాలనలో రైతులు రైతు భరోసా సకాలంలో రాకపోవ దంతో పాటు యువతకు సరైన ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.కేసీఆర్ నిండా నూరేళ్లుగా జీవించాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయంలో పరిసర ప్రాంతాల్లో మొక్కులు నాటి 500 మంది భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.మోత్కూరు, అడ్డగూడూరు అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్





కమిటీ చైర్మన్లు తీపిరెడ్డి మేఘా రెడ్డి, కొనతం యాకుబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్ర నాథ్, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య బత్తిని తిరుమలేశ్, దండ బోయిన మల్లేష్ , కడమంచి వస్తాద్ స్థానిక నాయకులు కొండ సోం మల్లు, కోక బిక్షం, కూరేళ్ల ఇంద్ర శేఖర్, మహిళ నాయకురాలు ధబ్బేటి శైలజ, కట్ట ఇంద్రజ్యోతి, మల్లం అనిత తిరుమల్లేష్, రాజేష్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కాచం వెంకటమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**గుండాల, ఫిబ్రవరి 17 (వార్తా వేదిక సూర్య):** సోమవారం కాచం వెంకటమ్మ కు ఘన నివాళి.గుండాల మండలం సుద్దాల గ్రామానికి కాంగ్రెస్ పార్టీ కి చెందిన సీనియర్ కార్యకర్త కాచం వెంకటమ్మ సోమవారం నాడు మరణించారు.ఈ విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె సేవలను కొనియాడారు. నివాళులు అర్పించిన సుద్దాల గ్రామ ప్రముకులు మరియు గ్రామ పెద్దలు.. ఆమె అకాల మరణం కాంగ్రెస్ పార్టీ శ్రేణులను తీవ్ర దిగ్భ్రాంతి గురిచేసిందని వారి సేవలు గుర్తు చేసుకున్నారు.గుండాల మండలం సుద్దాల గ్రామంలో కాచం వెంకటమ్మా అకాల మరణం



పొందగా కాసం లక్ష్మీనారాయణ భాగ్యమ్మ తల్లి వారి స్వగృహము నందు పార్థివదేహంపై సుద్దాల గ్రామ వాసులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుద్దాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఉపాధ్యాక్షుడు నాయుని కృష్ణారెడ్డి,మాజీ కమాండర్ దళం సైనికుడు బిఎస్ ఎఫ్ సుద్దాల ఉప సర్పంచ్ బత్తిని రవి గౌడ్,మాజీ కో ఆప్షన్ నెంబర్ దంతురి మల్లయ్య గౌడ్,కాసం నగేష్, కాసం, శ్రీనివాస్,కాసం సత్తయ్యా ,నర్సింహ చారి,న్యాలం రాజులు,గూడ తనేష్, తీగల సత్తయ్య,వెంకటేష్,పడకంటి సత్యనారాయణ,మల్లయ్య తదితరులు వారి అకాల మరణం విషాదకరం ఆని అతని ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.అని శోకసముద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుని వేడుకుంటూ వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలుపుతూ,మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# క్రీడలలో యువత రాణించాలి

**- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**మోత్కూరు, ఫిబ్రవరి 17 (వేదిక వార్త సూర్య):** యువత క్రీడలలో రాణించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు సోమవారం నాడు జిల్లా కేంద్రమైన భువనగిరి లో కరాటే జూడో పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం ఆత్మ రక్షణ తోపాటు క్రమశిక్షణ, అరోగ్యం ఉండటమే కాకుండా స్పోర్ట్ కోటలో ఉధ్యోగాలు వస్తాయని తెలిపారు. నేటి సమాజంలో జరుగుతున్న అరాచకాలకు ఈ కరాటే ఎంతో దోహద పడుతుందని అన్నారు.అనంతరం గెలుపొందిన విజేతలకు మోత్కూరు లో బహుమతులు అందజేశారు.బ్లాక్ బెల్ట్ అమ్మాయిల కట విభాగంలో ఎం.సిరి వెన్నెల, గోల్డెన్ సి.హెచ్.వీణ, సిల్వర్ మెడల్ బి.రేణుక శ్రీ బ్రాంజ్ మెడల్ జె.శివకుమార్, గోల్డ్ మెడల్ ఎం.సాయి కుమార్ సిల్వర్ మెడల్ బి.శ్రీమాన్ బ్రాంచ్ మెడల్ సాధించారని జిల్లా జూడో గ్రాండ్ మాస్టర్ పి.బాలరాజు మండల జూడో కోచ్ మాస్టర్ అన్నెపు వెంకట్ సోమవారం విలేకరులతో తెలిపారు బ్రౌన్ బెల్ట్ కథ విభాగంలో ఎన్ సాక్షి గోల్డ్ మెడల్ లో ఎం విమల శ్రీ





సిల్వర్ మెడల్ లో ఎం అద్విత సాధించారని చెప్పారు. అబ్బాయిల



బెల్ట్ స్పార్కింగ్ విభాగంలో కె.శివకృష్ణ సిల్వర్ మెడల్ ఎం.హర్ష వర్ధన్ బ్రాంజి మెడల్ బ్లాక్ బెల్ట్ స్పార్కింగ్ విభాగంలో జై శివకుమార్ గోల్ఫ్ మెడల్ కృష్ణ సాయి ,సిల్వర్ మెడల్ బ్రౌన్ బెస్ట్ విభాగంలో గోల్డ్ బిల్డర్ నిధిచందనసిల్వర్ మెడల్ సాధించారని తెలిపారు. గెలుపొందిన విద్యార్థుల, యువకులను మోత్కూరు కరాటే ఇన్‌స్పెక్టర్ కనుక రాజు కోచ్ బుర్ర సంతు అభినందించారు.

## సుద్దాల వేణుగోపాల స్వామి ఆలయం దగ్గర

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**కెసిఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సుద్దాల బీఆర్ఎస్ పార్టీ సుద్దాల గ్రామశాఖ**

**గుండాల వార్తవేదిక సూర్య ఫిబ్రవరి సోమవారం 17:** తెలంగాణ జాతిపిత ఉద్యమ రథసారథి బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకొని సుద్దాల వేణుగోపాల స్వామి ఆలయం వద్ద టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కేక్ కట్ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రాన్ని సృష్టించిన నాయకుడు కేసీఆర్ జననం ఒక జాతి ఆత్మ గౌరవం మీ జననం ఒక జాతి స్వాతంత్రం మీ జననం ఒక జాతి సంబరం తెలంగాణ తొలి ముఖ్య మంత్రి



వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా మాజీ జడ్పీ చైర్మన్ గద్దమీది పాండరీ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నాయకుడు కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని మరొకసారి సీఎం అవ్వాలని తెలంగాణ పరిపాలించలని భగవంతుని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో సుద్దాల బి ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కొండపల్లి మోగిలాల్,మాజీ అధ్యక్షుడు తోటకురి బిక్షం,జిల్లా యూత్ నాయకులు గద్దమీది మహెూదయ్ గౌడ్,యమగాని యాదయ్య గౌడ్,తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.









# సహకార బ్యాంక్ చైర్మన్‌ల పదవీకాలం పొడిగింపు పట్ల హర్షం

**మోత్కూరు ఫిబ్రవరి 17(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక వర్గాన్ని ఆరు నెలల పాటు రాష్ట్ర ప్రభుత్వం పొడిగింపు చేయడం పట్ల మోత్కూరు సింగిల్ విండో చైర్మన్ పేలాపూడి వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ పదవీకాలం ఈ నెల 12తో ముగిసిందని..రైతులకు మరింత తమ అందించేందుకు ఆరు నెలలు పదవీకాలాన్ని పొడిగింపు విజ్ఞప్తిని పరిగణనలోకి తక్షణమే సహక రించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.తమ గడువు పెంపుతో రైతులకు మరింత సేవలు అందించడానికి నిరంతరం కృషి చేస్తామన్నారు.

# పాటిమట్ల గ్రామంలో బస్సులను ఆపాలని ఆర్టీసీ ఎం.డి.కి వినతి

**మోత్కూరు ఫిబ్రవరి 17(, వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో ఎక్స్‌ప్రెస్ , డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులను ఆపాలని కోరుతూ సోమ వారం నాడు హైదరాబాద్ లో ఆర్టీసీ ఏం. డి కార్యాలయంలో ఎం డి.వి.సి.సజ్జనార్‌కు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, ఆధ్వర్యంలో వినతిపత్రం అంద జేసినట్లు చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్, తెలిపారు. సోమ వారం నాడు శాంతి కుమార్ విలేకరులతో మాట్లాడుతూ తాము ప్రధానంగా హైదరా బాద్, ,తొర్రురూ, సూర్యాపేట వెళ్లాలంటే బస్సు రూట్ మార్గం ఉన్న బస్సుల ఆపటం లేదని తద్వారా మండల కేంద్రమైన మోత్కూరు బైక్, వివిధ మార్గా



లలో వచ్చి ఆయా ప్రాంతాలకు వెళ్ళవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయంపై తమ విజ్ఞప్తిని ఎం డి. వివరించగా ఆయన సానుకూలంగా స్పందించి అన్ని బస్సులను ఆపే విధంగా చర్యలు తీసుకుంటానాని హామీ ఇచ్చినట్లు శాంతి కుమార్ తెలిపారు.

# పేద విద్యార్థి ఉన్నత చదువుకు రాంరెడ్డి చేయూత

**మోత్కూరు ఫిబ్రవరి 17( వార్త వేధిక సూర్య):** మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామానికి చెందిన కురిమేటి నవీన్ పారమెడికల్ చదివేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతుండగా విషయం తెలుసుకున్న ప్రముఖ వ్యాపార వేత్త ఎగమాటి రాంరెడ్డి విద్యార్థి నవీన్ కు స్వగ్రామం పాటిమట్ల గ్రామంలో 35 వేలు రూ.. ఆర్థిక సహాయం



చేశారు.ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని, తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని , ఉన్నత చదువులకు కోసం అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఉన్నత చదువుకోవడానికి తాను ఇబ్బందులను గుర్తించి తనను అండగా నిలిచిన వ్యాపార వేత్త రాంరెడ్డి కి విద్యార్థి నవీన్, అతని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. వ్యాపార్థ వేత్త రాంరెడ్డి ఆధ్యాత్మిక, సామాజిక సేవలో పాటు పేద విద్యార్థుల చదువులకు తోడ్పాటు అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్థిక సాయం అందజేత

**వలిగొండ ఫిబ్రవరి 17 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన గుండెపురి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో ఏర్పాటు



చేసిన 5 వేల రూపాయలను ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ టీం సభ్యులు, మొగిలిపాక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సేవ కార్యక్రమాలు

**హిందూ ఫౌండేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు సిరిప్రోలు ఉమాభారతి.**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17(వార్త వేదిక సూర్య):** పట్టణంలోని దేవరకొండ రోడ్డు లో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రతిష్ట కార్యక్రమములో దేవుని సేవ నిమిత్తం హిందూ ఫౌండేషన్ నల్గొండ జిల్లా సభ్యులు పాల్గొని, విగ్రహ ప్రతిష్టకు విచ్చేసిన భక్తులకు సోమవారం పలు రకాల సేవలు అందించారు. జిల్లా అధ్యక్షురాలు ఉమాభారతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నారీదళ సభ్యులు కర్నాటి పద్మశ్రీ, ఏ. రేణుక, పగిళ్ల పద్మ, బొమ్మపాల కవిత, నిమ్మనగోటి సుభద్ర, జిట్టబోయినవనిత, పసునూరి పద్మ, చిత్తనూరి గీత, కొత్తకొండ ధనలక్ష్మి, కొత్తపల్లి సుమలత, మమతరెడ్డి, గుర్రం జయ లు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**- తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 17. (వార్త వేదిక సూర్య):**
మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి కి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం మేడిపల్లి



మండలం , ప్రతాప్ సింగారం గ్రామంలోని సుధీర్ నివాసానికి వెళ్లి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తా సుఖేందర్ రెడ్డి సోదరుడు , మదర్ డైరీ మాజీ ఛైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి కూడా పాల్గొని , శుభాకాంక్షలు తెలిపారు.

## బెస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు డాక్టర్ కాచం సత్యనారాయణ వేడుకలు

**నల్లగొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17.(వార్త వేదిక సూర్య):**
బెస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు డాక్టర్ కాచం సత్యనారాయణ వేడుకలు చందనపల్లిలో గల శ్రీ సేవా చారిటేబుల్ ట్రస్ట్ వృద్ధుల ఆశ్రమం లో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆశ్రమంలో గల వృద్దులకు బోజనం తో పాటు దుప్పట్లు పంపిణి చేశారు. తెలంగాణ సాదనకై పోరాటం చేసి




వందల కేసులతో, పాలుమార్లు జైల్ కెల్లిన కాచం సత్యనారాయణ సేవలను కొనియాడుతు రాష్ట్రం కోసం దేశం కోసం త్యాగం చేసిన వారిని మరువకూడనే ఉద్దేశ్యంతో బెస్ట్ సేవా సొసైటి వ్యవస్థాపకులు బుక్కా ఈశ్వరయ్య ఈ సేవా కార్యక్రమం చేపట్టడం నిజంగా గర్వకారణమని, అట్టడుగు వర్గాలవారికి నిత్యం సహయసహకారాలు అందిస్తున్న బుక్కా ఈశ్వరయ్యకి చారిటేబుల్ ట్రస్ట్ నిర్వహకులు రవి కృతతలు తెలిపుతూ కాచం సత్యనారాయణ కి జన్మదిన శుభకాంక్షలు తెలిపారు.

## జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 17(వార్తా వేదిక సూర్య)**
నకిరేకల్ మండలంలోని మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న కందికంటి బన్సి , ఫైళ్ళ ఉదయ్ కుమార్ మరియు చిట్టిమల్ల శివప్రసాద్, ఈనెల 17 నుండి 20 వరకు హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరుగుతున్న రెండవ జాతీయస్థాయి





అంతర్ జిల్లాల సబ్ జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొన్నారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ర వీరారెడ్డి మరియు వ్యాయామ ఉపాధ్యాయులు చైతన్యకుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు లగిశెట్టి సత్యనారాయణ, అనిల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి ,దామోదర్, రాజేందర్ రెడ్డి, సౌజాత ,వెంకటరమణ మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# నేత్రదానంపై అవగాహనతో, సహకరిస్తున్న నల్గొండ ప్రజలు

**- 76వ నేత్రదానం**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 17(వార్త వేదిక సూర్య)**
నల్గొండ పట్టణం, బి టీ ఎస్ ప్రాంతానికి చెందిన నాంపల్లి వెంకన్న , 45 ఇయర్స్ , ఈరోజు రాత్రి 7 గంటల ప్రాంతంలో స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము. ఇటువంటి బాధాకరమైన సమయంలో, వీరి కుటుంబమంతా తీవ్ర మనోవేదనకు గురైనప్పటికీ సాయి శ్రీనివాస హాస్పిటల్ కు చెందిన డాక్టర్ డి.ఎస్. శ్రీనివాస్ ఆ కుటుంబ సభ్యులతో (భార్య, కుమారుడు శ్రీరామ్, బంధువులు శ్రీనివాస్, శంకర్ తదితరులు) మాట్లాడి మరణానంతర నేత్రదానం యొక్క విశిష్టత, ఆవశ్యకతను ఆ కుటుంబ సభ్యులకు చెప్పి, చర్చించి వీరి నేత్రదానానికి అంగీకరింపచేశారు.

లయన్స్ క్లబ్ ఐ డొనేషన్ సెంటర్ కు చెందిన కౌన్సిలర్ చంద్రశేఖర్ చిరునోముల, టెక్నీషియన్ జానీ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరినాథ్ , మేనేజర్ డాక్టర్ పుల్లారావు , సాయి శ్రీనివాస్ హాస్పిటల్ కు వచ్చి డా డి ఎస్ శ్రీనివాస్ సహకారంతో, నాంపల్లి వెంకన్న నేత్రదానాన్ని రాత్రి 8.30గం లకు సేకరించారు.

మరణానంతరం 6 నుండి 8 గంటలలోగా నేత్రదానం చేయించవలెనని ఒకవేళ పార్థీవ దేహం ఫ్రీజర్ బాక్స్ లో ఉంటే 12 నుంచి 15 గంటలలోగా నేత దానం చేయించ వచ్చునని, మరణానంతరం నేత్రదానం చేసినవారికి మోక్ష సిద్ధి లభిస్తుందని "వాల్మీకి రామాయణం, అయోధ్య కాండ 12వ సర్గ, శ్లోకం నెంబర్ 43" లో, అలానే అన్ని మత గ్రంథాలలో కూడా వ్రాయబడి ఉందని కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల తెలిపారు. నేత్రదానం పై మరింత సమాచారం కొరకు తమ నెంబర్ 9948143299 నందు సంప్రదించవచ్చని కోరారు.తమ ఐ



డొనేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఆగష్టు 1నుండి ఇప్పటివరకు 76 మంది పార్థివ దేహాల నుండి, వారి కుటుంబ సభ్యుల సహకారంతో, 152 కార్నియాలను సేకరించామని వీటి ద్వారా 152 మంది కార్నియా అంధులకు కంటిచూపును ప్రసాదించడం జరిగినదని డా హరనాథ్ తెలిపారు.

సోషల్ మీడియా ఇంపాక్ట్ లీడర్ లయన్ శైలజ మాట్లాడుతూ ప్రస్తుతము ఉన్న సమాచారం ప్రకారం భారతదేశం లో 75 లక్షల నుండి 95 లక్షల మంది అంధులు ఉంటే, వీరిలో 13 లక్షల నుండి 15 లక్షల మంది కార్నియా అను కంటి పోర లేకపోవడం వల్ల అంధులు గా వున్నారని, అయితే ప్రస్తుతము మనం దేశ వ్యాప్తంగా సంవత్సరానికి 45987 కంటి పొరలను సేకరించి కంటి చూపు తెప్పించగలుతున్నామని, కానీ ప్రతీ సంవత్సరం కొత్తగా 28409 మంది కార్నియా అంధత్వం తో రిజిస్టర్ అవుతున్నారని అందుకే నేత్రదాన ఉద్యమం మరింత ప్రచారం చేయాలని తెలిపారు. మేనేజర్, డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు మాట్లాడుతూ సేకరించిన నేత్రాలను (కార్నియా అను కంటి పొరలను) హైదరాబాదులోని ఐ బ్యాంక్ లకు పంపించి, 72 గంటలలోగా కెరిటోప్లాస్టి ఆపరేషన్ చేయించి కార్నియల్ అంధులకు కంటిచూపు తెప్పించడం జరుగుతుందని తెలిపారు.

నేత్రదానం చేసినవారికి పార్థీవ దేహాన్ని ఉంచే ఫ్రీజర్ బాక్స్, మరియు అంతిమయాత్ర వాహనాన్ని ఎల్ వి సేవా సమితి ద్వారా పూర్తి ఉచితంగా అందజేస్తున్నామని లయన్ ఎల్ వి కుమార్ తెలిపారు.

లయన్స్ క్లబ్ కార్యదర్శి నిమ్మల పిచ్చయ్య, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ దామోర యాదయ్య, డా అనిత రాణి, డా ప్రవీణ్ , డా రమేష్, గోలి అమరేందర్ రెడ్డి ఇతర సభ్యులు నేత్రదాత కుటుంబ సభ్యులను అభినందిచారు.








# నల్లగొండ జిల్లా కేంద్రంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆసుపత్రిలో.. రోగులకు వారి బంధువులకు అల్పాహార వితరణ.**

**మెడికల్ కళాశాల ముందు.. కేక్ కటింగ్..**

**జిల్లా కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు.**

**నియోజకవర్గంలోని పలు చోట్ల కేక్ కటింగ్‌లు, అన్నదానాలు.**

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 17(వార్తా వేదిక సూర్య):**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత.. కల్వకుంట చంద్రశేఖర రావు జన్మదిన పురస్కరించుకొని.. నల్లగొండ జిల్లాకేంద్రంలో సోమవారం పలు కార్యక్రమాలను ఏర్పాటు చేసి, ఘనంగా వేడుకలను నిర్వహించారు.ఎస్ఎల్బీసీ ప్రభుత్వ మెడికల్ కళాశాల లో మాజీ మంత్రి గుంటకండ జగదీశ్ రెడ్డి,జిల్లా పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, జెడ్పీ మాజీ చైర్మన్ బండారు నరేందర్ రెడ్డి,స్థానిక మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి హాజరయ్యారు.వారు కేక్ కట్ చేసి.. కెసిఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన. వృక్షార్చనలో పలు మొక్కలను నాటారు, అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పెద్ద సంఖ్యలో రక్తదాతలు పాల్గొన్నారు, తర్వాత కేక్ కట్ చేసి కేసీఆర్ కు జిల్లా ప్రజల పక్షాన పార్టీ పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. క్రమ క్రమంగా.. కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలకు దూరం అవుతుందని... కెసిఆర్ ఆనవాళ్ళు లేకుండా చేస్తామన్న రేవంత్ రెడ్డి కి గుణపాఠంగా... తాము ఉమ్మడి నల్లగొండ జిల్లాలో... ఎక్కడెక్కడ అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేశామో ఆ ప్రాంతాల్లో కేసీఆర్ జన్మదినోత్సవ వేడుకలు జరుపుతున్నామని.. దానిలో భాగంగానే, ఉదయమే యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించామని, భువనగిరి నూతన కలెక్టరేట్ వద్ద కెసిఆర్ జన్మదిన దినోత్సవ వేడుకలు చేశామని, అలాగే ఇక్కడ నల్లగొండలో మెడికల్ కళాశాల,వద్ద మిర్యాలగూడలో యాదాద్రి పవర్ ప్లాంట్, సూర్యాపేటలో మిషన్ భగీరధ్‌ల వద్ద కెసిఆర్ జన్మదిన వేడుకలుఘనంగా నిర్వహిస్తున్నామని, ఇది చూసైనా కాంగ్రెస్ ప్రభుత్వం తాము ఏం చేశామో అని తెలుసుకుంటుంది అని ఆశిస్తున్నామన్నారు, కెసిఆర్ ఆనవాళ్లు చెడగొట్టడం ఎవరి తరం కాదని అన్నారు.

ప్రజల తమకేదో మేలు చేస్తారని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే ప్రజల ఆశలను వమ్మచేసిందని.. కెసిఆర్ నాయకత్వంలో 14 సంవత్సరాలు పోరాడి తెచ్చుకున్న తెలంగాణను,మళ్లీ సమైక్యాంధ్ర పాలకుల వద్దకు తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకపోతుందని వారి అడుగుజాడల్లో నడుస్తుందని.. ఈ విషయాలన్ని ప్రజలు గ్రహిస్తున్నారని... ఈ 15 నెలల కాలంలోనే ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని ప్రభుత్వ వైఫల్యాలపై కెసిఆర్ నాయకత్వంలో ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్,రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్ బొర్ర సుధాకర్, నిరంజన్ వలి, మాలే శరణ్య రెడ్డి,.. మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి, సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కరీం పాషా, మాజీ జెడ్పిటిసి తండు సైదులు గౌడ్.. మైనం శ్రీనివాస్, కంచనపల్లి రవీందర్రావు బొజ్జ వెంకన్న, వంగాల సహదేవరెడ్డి, కొండూరు సత్యనారాయణ,పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్,తిప్పర్తి కనగల్ నల్గొండ మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి అయితగోని యాదయ్య దేప వెంకటరెడ్డి, మారగోని గణేష్, జమాల్ ఖాద్రి, సయ్యద్ జాఫర్,రంజిత్, కందుల లక్ష్మయ్య తవిటి కృష్ణ, మాజీ ఎంపీటీసీలు బడుపుల శంకర్, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి పొగాకు గట్టయ్య, ఊట్కూరు సందీప్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు మేకల అరవింద రెడ్డి, గుండెబోయిన జంగయ్య, దండంపెల్లి సత్తన్న, లతీఫ్,దొడ్డి రమేష్, పెరిక యాదయ్య వీరమల్ల భాస్కర్, మహిళా నాయకులు,యాట జయప్రద రెడ్డి,కున్ రెడ్డి సరోజ,గాలి రాధిక మర్రి రేణుక భారీ సంఖ్యలో కేసీఆర్ అభిమానులు కార్యకర్తలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలి

**ఈనెల 20న ఛలో హైదరాబాద్**

**సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పోస్టర్ ఆవిష్కరణ**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను, 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20న చలో హైదరాబాద్ కు పిలుపునిచ్చిందని కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని సీ.పీ.ఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, ఇఫ్టూ జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్ పిలుపునిచ్చారు.ఈనెల 20న జరిగే చలో హైదరాబాద్ వాల్ పోస్టర్స్ నల్లగొండ జిల్లా కేంద్రంలోని అంబెడ్కర్ భవన్ లో విడుదల చేసి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, మిర్చి పంటకు క్వింటాకు ఇరవై ఐదు వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులతో సహా రైతులందరికి



రైతుభరోసా, రైతు రుణమాఫీ పథకాలను రైతాంగానికి సకాలంలో అందించాలన్నారు. వృద్ధులకు,వికలాంగులకు, మహిళలకు పెన్షన్లు ఇచ్చిన హామీ ప్రకారం పెంచి ఇవ్వాలన్నారు. గృహ లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ప్రతినెల ఇరవై ఐదు వందలు ఇవ్వాలన్నారు. ఆటో కార్మికులకు సం,, రానికి పదియెను వేలు ఆర్థిక సహాయం వెంటనే ఇవ్వాలన్నారు. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష రూపాయలు తులం బంగారం అందించాలన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలు గుర్తించి నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయాలని, అప్పటి వరకు నిరుద్యోగులకు భృతి చెల్లించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులను అర్హులైన వారికి ఇవ్వాలని, ఆర్.టి.సి ని ప్రైవేటీకరణ చేసే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. నూతన వ్యవసాయ, లేబర్ చట్టాలను తెలంగాణలో తిరస్కరించాలని, డ్రగ్స్,మద్యం మాఫియాను అరికట్టాలని, బూటకపు ఎన్ కౌంటర్లను నిలిపివేయాలని, కుట్రకేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 20న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద వేలాదిమందితో జరిగే బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు,
మేధావులు, విప్లవ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు పోరేండ్ల దశరథ, ఎల్లయ్య, బి.వి చారి,పోలె పవన్, రావుల వీరేష్, బొంగరాల నర్సింహా, అక్కినపల్లి అంజి,బొమ్మపాల అశోక్,మామిడాల ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# అ'పూర్వ'సమ్మేళనం

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 17(వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం దుబ్బాక గ్రామంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 1999 నుండి 2022 వరకు చదివిన విద్యార్థులు పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమావేశాన్ని నిర్వహించారు.మొదట వందేమాతరం తో ప్రారంభించి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి తర్వాత మరణించిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు అలాగే, భౌతికంగా దూరమైన విద్యార్థులకు సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ ఉపాధ్యాయులు మల్లేశం సార్ మాట్లాడుతు.. ఆనాటి



పకాలను గుర్తుచేసుకున్నారు ఆనాడు వారు చేసిన కృషి గ్రామ ప్రజలతో గల సంబంధాన్ని గుర్తుచేశారు.

వారి వద్ద విద్య నేర్చుకుని వివిధ రంగాల్లో స్థిర పడిన వారిని చూసి ఆనందంగా ఉంది అని తెలిపారు. అలాగే భవిష్యత్ లో ఇంక ముందుకు వెళ్లాలని ఎల్లప్పుడు మా సహాయ సహకారాలు ఉంటాయని ఇంత మంచి కార్యక్రమం నిర్వహించి ఎక్కడెక్కడో ఉన్న మా ఉపాధ్యాయులను ఒక్క దగ్గర చేర్చినందుకు ఆనందంగా ఉందని తెలిపారు.

చిన్నారుల నృత్య ప్రదర్శన, విద్యార్థుల ఆటపాటలతో ఎంతో ఉత్సాహపూరితంగా వేడుక జరిగింది. ఈ కార్యక్రమంలో 25 మంది ఉపాధ్యాయులు, 22 బ్యాచ్‌లు మరియు 400 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశం, జానకి రాములు, ఆనంద్, లక్ష్మీ నారాయణ్, హెప్సిబా, శ్రీనివాస్, వెంకటేష్, ప్రభాకర్, విజయలక్ష్మి, సురేష్ భిక్షం,భాస్కర చారి,సత్తయ్య,వెంకట చారి, రమేష్,చంద్రశేకర్,భూపాల్, రవి, మరియు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యానాల చైత్రికా రెడ్డిని ఆశీర్వదించిన ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జస్వాల్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 17. (వార్త వేదిక సూర్య)**
గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి రాధిక దంపతుల మనవరాలు చైత్రిక రెడ్డిని ప్రపంచ టేబుల్ టెన్నిస్ ప్రపంచ క్రీడాకారిని నైనా జస్వాల్ ను కలిసి ఆశీర్వాదం ఇప్పించారు. చిన్నప్పటినుండి సామాజిక స్పృహ కలిగి ఉండాలని, విద్యా ,వైద్య, వ్యవసాయ వివిధ రంగాలలో నిష్ణాతులైన పేరు ప్రఖ్యాతలు సాధించినటువంటి ప్రముఖులను కల్పించి బాల్యము నుండే ఆలోచన విధానాలలో నైతిక విలువలతో కూడిన విద్య, క్రీడా రంగాలలో సామాజిక సేవలో ముందుండే విధంగా స్ఫూర్తి కోసం ఇలాంటి ప్రముఖులతో ఆశీర్వచనం ఇప్పిస్తున్నట్లు తెలిపారు.

తల్లిదండ్రులు చిన్నప్పటినుండి ప్రతి విషయంలో తల్లిదండ్రులు



జాగ్రత్తలు తీసుకోవాలని, మంచి అలవాట్లను మంచి ఆహా రాన్ని అందించి శారీరకంగా, మానసికంగా, ఎదుగుదలకు కృషి చేయాలని ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జస్వాల్ కోరారు. అమ్మాయి పుట్టిందని బంగారం కొనటం కాదు. బంగారంలా పెంచాలని ఆశీర్వదించారు ప్రపంచంలో గుర్తింపు తెచ్చుకొని దేశానికి తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు వచ్చేలా అందరికి ఆదర్శంగా, గర్వపడే విధంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు యానాల మణికుమార్ రెడ్డి శ్రీలేఖ తాత ఎంపల శంకర్ రెడ్డి, ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవిబి కృష్ణారావు డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల ఉన్నారు.




## ఘనంగా ధ్వజస్తంభారోహణ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 17 (వార్తావేదిక సూర్య):**
నల్లగొండ పట్టణంలోని పదో వార్డు నీలగిరి కాలనీ లో లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం యంత్ర విగ్రహ ధ్వజస్తంభ గోపుర శిఖర ప్రతిష్టాప మహోత్సవం సోమవారం యాగశాలలో ద్వారా తోరణం పూజా,బలి మహా పూర్ణాహుతి, కుంభయాత్ర అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆంజనేయ చండ ప్రచండ గురుడ నూతన శిలా ధ్వజస్తంభ విమాన శిఖర కలశ ప్రతిష్ట మహాకుంభ సంరోక్షణ ప్రధమారాధన దర్శన నివేదన, మంగళ శాసనం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి శాంతి కళ్యాణం వేద బ్రాహ్మ ణుల మంత్రోచ్చారణతో ప్రతిష్టాపన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీలగిరి కాలనీ దేవస్థానం అభివృద్ధి కమిటీ, కాలనీవాసులు,మహిళలు,భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు.



## ఘనంగా శ్రీశ్రీశ్రీ లింగమంతుల స్వామి జాతర

**నలగొండ టౌన్, ఫిబ్రవరి 17 (వార్తావేదిక సూర్య):**
నల్లగొండ పట్టణ పరిధిలోని మర్రిగూడెంలో గ్రామస్థాయిలో జరిగే శ్రీశ్రీశ్రీ లింగమంతుల స్వామి జాతర ను సోమవారం యాదవ కులస్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ జాతరను యాదవులు గత కొన్ని శతాబ్దాలుగా అత్యంత వైభవంగా ఆనవాయితీగా



గంగ దెబ్బ, బోనాలు, ముక్కులు సమర్పణ, పొడుపు గొర్రె, మాణిక్యమ్మ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. నలగొండ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు స్వామి వారి జాతరలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ జాతరలో కుల పెద్దలు సుంకర బోయిన మల్లయ్య యాదవ్,బుర్ర గట్టయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ కడారి యాదయ్య యాదవ్, అధ్యక్ష కార్యదర్శులు మర్రి సత్తయ్య యాదవ్, దొండా వెంకన్న యాదవ్, తెలుసూరి లింగస్వామి యాదవ్, నల్లబోతు సుధాకర్ యాదవ్, నగేష్ యాదవ్, వెంకన్న యాదవ్, లచ్చయ్య యాదవ్,నరసింహ, మాధవ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**రామన్నపేట, ఫిబ్రవరి 17 (వార్తావేదిక సూర్య):**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ఉద్యమ రథసారథి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకొని రామన్నపేట మండల కేంద్రంలో సుభాష్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది అనంతరం ఏరియా ఆసుపత్రిలో పేషెంట్ల అందరికీ పండ్లు పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా చంద్రశేఖర రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని



భగవంతున్ని కోరుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లు బందెల రాములు కంభంపాటి శ్రీనివాస్ రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ వేమవరం సుధీర్ బాబు బాలగోని నరసింహ ఎండి అమీర్ మాజీ సర్పంచులు రేఖ యాదయ్య బందెల యాదయ్య జిల్లా నాయకులు బద్దుల రమేష్ ఎస్కే చాంద్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు బత్తుల వెంకన్న కూనూరు ముత్తయ్య మిర్యాల మల్లేశం లవణం రాము బాలగోని శివ రామిని లక్ష్మణ్ బొడ్డు అల్లయ్య ఎండి అజాస్ పెద్ద బోయిన మురళి జంగిలి నరసింహ ఆవుల శ్రీధర్ జాల అమరేందర్ రెడ్డి వివిధ గ్రామాల అధ్యక్షులు బండ శ్రీనివాస్ రెడ్డి మామిళ్ల అశోక్ గర్దాస్ విక్రమ్ గుండాల రాంబాబు పున్న వెంకటేశం ముక్కామల నరేందర్ మామిళ్ళ కుమార్ రాస వెంకటేశ్వర్లు కంచి నరసింహ గర్దాస్ కరుణాకర్ బొడ్డుపల్లి రాజు గోదాస్ ప్రవీణ్ బొలుగుల కృష్ణ నక్క నరేందర్ నల్ల సైదులు కడారి శివ లవణం ఉపేందర్ వర్కల రమేష్ గట్టు శేఖర్ ఎండి మోసబ్ చెరుకు ఉపేందర్ ఎండి అంజద్ పావిరాల నరసింహ కళ్లెం స్వామి గణేష్ సాయి వినయ్ వెంకటేశం మల్లయ్య శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది.

# మా ఆయుష్షు కూడా పోసుకొని కేసీఆర్ నూరేళ్లు వర్ధిల్లాలి

**- మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వెల్లడి**

**చౌటుప్పల్ పైలాన్ పార్కులో జన్మదిన వేడుకల నిర్వహణ...**

**ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్ లు పంపిణీ.....**

**చౌటుప్పల్,ఫిబ్రవరి 17 (వార్తావేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో పైలాన్ పార్కులో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక సందర్భానికి ముఖ్య అతిథిగా హాజరైన లిమునుగోడు మాజీ శాసనసభ్యులు, అభివృద్ధి



ప్రదాత కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కేక్ కట్ చేసి, కేసీఆర్ ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో శతాయుష్షు పొంది మరెన్నో గొప్ప ప్రజాసేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చౌటుప్పల్ ప్రాంతాన్ని రూ.570 కోట్లతో అభివృద్ధి పనులను విజయ వంతంగా పూర్తిచేశామని పేర్కొన్నారు. ప్రత్యేకంగా, ఫ్లోరైడ్



సమస్యను పరిష్కరించేందుకు కేసీఆర్ ప్రభుత్వం విస్తృతమైన సంస్కరణలు చేపట్టి, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన త్రాగునీరు అందజేసిన ఘనత తమదేనని వెల్లడించారు. ఈ మహత్తర యోజనకు గుర్తుగా పైలాన్ పార్కును ఏర్పాటు చేశామని తెలిపారు.

కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ప్రజలకు నూతన ఆశలు, ఆకాంక్షలు నెరవేరేలా ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని అభిప్రాయ పడ్డారు. ఈ వేడుకలు ప్రాంతీయ ప్రజల సహకారంతో ఉత్సాహభరితంగా సాగాయి.

### అభివృద్ధికి అంకితభావం

మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తమ పాలనలో రూ. 570 కోట్లను కేటాయించి, రోడ్లు, డ్రైనేజ్, పారిశుద్ధ్య, విద్యా మరియు ఆరోగ్య రంగాల్లో అనేక సంస్కరణలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన మునుగోడు అభివృద్ధికి తాను చేసిన కృషిని ప్రస్తావిస్తూ, ఇది కేసీఆర్ గారి ప్రేరణతోనే సాధ్యమైందని తెలిపారు.

### జలకళ నింపిన మిషన్ భగీరథ

గతంలో ఫ్లోరైడ్ మాయదాటని మునుగోడు ప్రజల కష్టాలను కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా తొలగించింది. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందజేయడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనాన్ని ప్రజలకు అందించామన్నారు. పైలాన్ పార్కును ఈ గొప్ప ప్రాజెక్టుకు చిహ్నంగా ఏర్పాటు చేయడం దీనికి నిదర్శనం.

### ప్రజా సంక్షేమానికి మార్గదర్శకుడు

కేసీఆర్ కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాక,



సమాజ సేవకుడిగా ప్రజా సంక్షేమాన్ని తన ధ్యేయంగా తీసుకుని అనేక పథకాలను అమలు చేశారని ప్రసంగంలో స్పష్టం చేశారు. పింఛన్లు, కల్యాణ లక్ష్మి, రైస్ కార్డు, రైతు బంధు వంటి పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారన్నారు.

### వైఖరి విప్లవాన్ని నడిపిన నేత

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కేసీఆర్ గారి నేతృత్వమే ప్రధాన బలం. ఉద్యమ సమయాల్లో చూపిన తెగువ, త్యాగం, ప్రజల కోసం ఎప్పుడూ ముందుండే ధృఢతను ప్రశంసిస్తూ, కేసీఆర్ నాయకత్వం అభివృద్ధి, సమగ్ర సంక్షేమానికి మార్గదర్శిగా నిలిచిందని ప్రభాకర్ రెడ్డి అన్నారు.

### తెలంగాణ పరిరక్షకుడికి శత కోటి అభినందనలు!

ఈ కార్యక్రమంలో బారాసా మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ , సింగల్ విండో చైర్మన్ చింతల దామోదర రెడ్డి , మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి , మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బారాసా ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మాజీ కౌన్సిలర్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది

**బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఎంపీ ఈటెల రాజేందర్**

**చౌటుప్పల్, ఫిబ్రవరి 17 (వార్తావేదిక సూర్య):**
కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు సోమవారం నల్లగొండకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి వెళుతున్న ఆయనకు చౌటుప్పల్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఫీస్ చెల్లించక త్రివ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. అనంతరం మండలంలో ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి బిజెపి అభ్యర్థిని అధిక మెజార్టీ గెలిపించాలని కోరారు.

ఉపాధ్యాయులను అన్ని విధాలుగా ఆదుకునేది భారతీయ జనతా పార్టీ ఒక్కటే అని పేరు కొన్నారు. ఇప్పటికే ప్రైవేటు కళాశాలలో ఫీజు రియంబర్స్మెంట్ రాక గత పది సంవత్స రాలు మరియు ఈ సంవత్సరం తో పోలిస్తే 11 సంవత్సరాలుగా కళాశాలలు గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్నాయి

అలాగే ఉపాధ్యాయుల పరిస్థితి వర్ణనాతీతం

పాఠశాలలో & కళాశాలలో ఉపాధ్యాయుల రిటైర్మెంటె కానీ అపాయింట్మెంట్ లేని పరిస్థితి ఏర్పడ్డది ఈ తెలంగాణలో

జీతాలు ఇవ్వలేని దుస్థితికి రాష్ట్ర ప్రభుత్వం ఉన్నది

మోసపూరిత వాగ్దానాలతో అమలు గాని హామీలతో అధికారం లోకి రావటమే కానీ రాష్ట్ర ఆర్థిక స్థితిగతులనే ఆలోచించకుండా అమలు గాని హామీలతో అధికారంలోకొచ్చి ప్రజలు నిలదీస్తుంటే స్థానిక ఎన్నికల కూడా వెళ్లలేని దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానిది

టిఆర్ఎస్ , కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించే స్థితిలో లేవు

ఈ రెండు పార్టీల నాయకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించారు. అందుకే నేడు ఈ తెలంగాణకి ఈ పరిస్థితి

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతిదీ ఆలోచించి నిర్ణయం తీసుకుంటుంది.

మొన్న ప్రకటించిన బడ్జెట్ లో మధ్యతరగతి పేద వర్గాల తో పాటు ఉద్యోగస్తులకు ఎంతో ఊరట కల్పించే విధంగా వార్షిక ఆదాయం 12 లక్షల పైబడి నిర్ణయించినది

తద్వారా ప్రతి ఉద్యోగి 50 వేల నుండి రెండు లక్షల వరకు లబ్ధి పొందుతున్నారు.

బిజెపి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తుంది

భారతీయ జనతా పార్టీ పోటీ చేస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఉత్తములు అజాతశత్రువు సౌమ్యులు అందరికీ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించే వ్యక్తి

సరోత్తమ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఉపాధ్యాయ సమస్యలతో పాటు కళాశాలల సమస్యలు కూడా పరిష్కరించుకునే విధంగా అవకాశం కల్పించాలన్నారు.

పులి సరొత్తమ రెడ్డి ని గెలిపిస్తారని గెలుస్తారని నమ్మకంతో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, చౌటుప్పల్ మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్, మునుగోడు కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, ఎమ్మెల్సీ కన్వీనర్ లచ్చి రెడ్డి, దుర్గయ్య, చినుకుని మల్లేశం కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, మునగాల తిరుపతిరెడ్డి బాతరాజు సత్యం, పాలకూర జంగయ్య గౌడ్, ఉడగు యాదయ్య గౌడ్, సుధాకర్ రెడ్డి శాగా చంద్రశేఖర్ రెడ్డి, కట్ట కృష్ణ కడవేరు పాండు, సత్తయ్య పాండు పకీరు శ్రీనివాసరెడ్డి జాల మల్లేష్ ఉప్మగుల నాగరాజు బుడ్డా సురేష్ అల్మాస్పేట గౌతమ్ సోమశేఖర్ తేలుకుంట్ల శ్రీధర్ నల్ల అంజయ్య సప్పిడి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ నిండు నూరేళ్లు వర్ధిల్లాలి

**బి.ఆర్.ఎస్ పార్టీ ఆద్వర్యంలో గట్టుప్పల మండల కేంద్రం చౌరస్తాలో 71వ పుట్టినరోజు వేడుకలు**

**గట్టుప్పల, ఫిబ్రవరి 17 (వార్తావేదిక సూర్య):**
భారత రాష్ట్ర సమితి అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి జన్మదినోత్సవం సందర్భంగా గట్టుప్పల మండల కేంద్రం చౌరస్తాలో 71వ పుట్టినరోజు వేడుకలు బి.ఆర్.ఎస్ పార్టీ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కెసిఆర్ నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచడం జరిగింది.

శ్రీ కర్నాటి వెంకటేశం మాజీ జడ్పిటిసి సభ్యులు మాట్లాడుతు జనం కెసిఆర్ ను గుర్తు చేసుకుంటున్నారని ప్రజలందరూ బి.ఆర్.ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని రాబోయే ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అవ్వారి గీతా శ్రీనివాస్ మాజీ ఎంపిపి,




చెరుపల్లి భాస్కర్ మాజీ ఎంపిటిసి, బండారు చంద్రయ్య , చిలుకూరి అంజయ్య పున్న కిషోర్, ముత్తారెడ్డి, దోర్నాల అమరేందర్, నారని జగన్, ఆనంద్, మండల గ్రామాలు తేరటుపల్లి, కమ్మగూడెం, అంతంపేట, వెల్మకన్నె శేరిగూడెం, నామాపురం నుండి మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్యులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయడం జరిగింది.

## ఈద్గాను పరిశీలించిన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**దేవరకొండ ఫిబ్రవరి 17 (వార్త వేదిక సూర్య):**
రంజాన్ పండుగ సమీపిస్తున్న సందర్భంగా సోమవారం రోజు స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ దేవరకొండ ఈద్గా ను పరిశీలించారు.

సోమవారం ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమొద్దీన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ యునూస్ లతో కలిసి వారు ఈద్గా ను సందర్శించారు. త్వరలో రంజాన్ పండుగ సమీపిస్తున్నందున ప్రత్యేక ప్రార్థన ల కోసం ఈద్గా కు విచ్చేసే ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. వారి వెంట



దేవరకొండ మార్కెట్ డైరెక్టర్ సయ్యద్ దస్తగిర్, మహ్మద్ ఇలియాస్ పటేల్, మహ్మద్ ఖాజా మొహినొద్దీన్, సయ్యద్ మొయిన్ పాషా, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ పట్టణంలో రౌడీ షీటర్ అరెస్టు

**- నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 17. (వార్తా వేదిక సూర్య )**
గంజాయి మత్తులో వీరంగం సృష్టించి వర్గ వైషమ్యాలు రెచ్చగొట్టాలని చూసిన పేరు మోసిన రౌడీషీటర్ ను నల్గొండ టూ టౌన్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపించినట్లు నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి వివరాలు వెల్లడించారు.

గత కొన్ని సంవత్సరాలుగా నల్లగొండలో అనేక హత్య కేసులలో ఉన్న నలపరాజు రాజేష్ అలియాస్ మెంటల్ రాజేష్ రౌడియిజం పేరుతో అనేక సెటిల్మెంట్లు చేస్తూ అమాయ కులను బెదిరిస్తూ హైదరాబాద్ కేంద్రంగా ఎప్పుడు వెంట పది పదిహేను మందితో ఆగడాలు అరాచకాలు సృష్టిస్తున్నాడని తెలిపారు .ఇతడు ఎవరినైనా టార్గెట్ చేస్తే గంజాయి మత్తులో ఫోన్లు చేసి బెదిరించడం వారి దగ్గరికి మనుషులని పంపించి చంపేస్తానని నల్గొండలో నన్ను మించిన రౌడీషీటర్ లేరని మెంటల్ రాజేష్ అంటే అందరికీ దడ అని చెప్పుకుంటూ తిరుగుతున్నాడని తెలిపారు.

ఈ క్రమంలో ఇతర మతానికి చెందిన ఒక వ్యక్తికి ఫోన్ చేసి అతనిని చంపేస్తానంటూ అతని వర్గాన్ని కించపరుస్తూ బెదిరించగా బాధితుడు ముందుకు వచ్చి టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయడం జరిగింది. అట్టి కేసు విషయంలో విచారణ గురించి వెళ్లిన పోలీసులను గంజాయి మత్తులో ప్రతిఘటించి చుట్టూ అతడి అనుచరులను పోలీసుల మీదకు రెచ్చ గొట్టి బీభత్సం సృష్టించి సింపతి పొందాలని చూసుకున్నాడు.

చివరికి కటకటాల పాలయ్యాడు.

అతనిని విచారించగా ఎంతోమంది ల్యాండ్ సంబంధించిన సెటిల్మెంట్లు చేసినాడని, డ్రగ్స్ పార్టీలు రౌడీల ను వెంట తిప్పుకుంటూ డాన్ గా ఎదగాలని, అవసరమైతే వినకపోతే నరికి చంపుతానని వెల్లడించినట్లు తెలిసింది.

అతనిపై దాదాపు 17 కేసులు ఐదు హత్య కేసులు, గంజాయి కేసులు పీడీ యాక్ట్ లో కూడా పోయినట్లు తెలుస్తుంది అలాగే బాధితులు స్వచ్ఛందంగా ఇతని ఆగడాలకు గురైనట్లయితే ముందుకు వస్తె మరిన్ని విషయాలు వెలుగు లోకి వచ్చేది ఉంది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## డి.సందీప్ రాజుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బహుజన సంక్షేమ సంఘం నేతలు

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 17(వార్త వేదిక సూర్య):** వారాసిగూడలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ అల్లుడు డి సందీప్ రాజు గారి జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొని అతనికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్, ఓయూ జేఏసీ ఛైర్మన్ బండి నరేష్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోదా రవీందర్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు చంద్రమోహన్ రాయ్ పాల్గొన్నారు.

## బీసీలకు విద్యా,ఉద్యోగ రంగాల్లో 42% రిజర్వేషన్లు కల్పించాలి

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్**

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 17(వార్త వేదిక సూర్య):** బీసీలకు విద్యా ఉద్యోగ రంగాల్లో కూడా 42% రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించడంతో పాటు విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పించే విధంగా చట్టబద్ధత చేయాలని ఆయన కోరారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలకు జనాభా దామాషా ప్రకారం పదవులు ఇవ్వాల్సిందేనని అన్నారు. బీసీలందరు కులాలకు అతీతంగా ఐక్యంగా ఉండి మన హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటాలు చేసినప్పుడే ప్రభుత్వాలు బయపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోదా రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## పేటలో మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు

**పెద్ద శంకరంపేట (వార్త వేదిక సూర్య)ఫిబ్రవరి 17:** పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని మాజీ సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పెద్ద శంకరంపేట పట్టణంలోని మాజీ ఎంపీపీ స్వగృహంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు మాజీ



ఎంపీపీ జంగం శ్రీనివాస్ నేతృత్వంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు... అనంతరం పచ్చదనం పరిశుభ్రత మొక్కలు నాటారు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాట్లాడుతూ కెసిఆర్ ఇలాంటి పుట్టినరోజులు ఇంకా ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటూ రాబోయే కాలంలో తెలంగాణకు మళ్లీ సీఎం అయి సుభిక్షంగా పరిపాలిస్తాడని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షులు జంగం రాఘవులు, పార్టీ సీనియర్ నాయకులు సిద్ద మాణిక్ రెడ్డి, భూతుకూరి సుభాష్, వెంకట్ రెడ్డి, మాజీ కోఆప్షన్ యాదుళ్ళ, మాజీ సర్పంచులు, గజవాడ నరసింహులు, శంకర్ గౌడ్, ప్రకాష్, విట్టల్ గౌడ్, మాజీ ఎంపిటిసి యాకూబ్, పార్టీ శ్రేణులు నీల కంటి విట్టల్, భూమిరెడ్డి, విట్టల్ నాయక్, ఆగమయ్య, దుర్గేష్, ర్యాఖల శ్రీనివాస్, అంబటి వెంకట్, చిమ్మ రాములు, మహేష్, అశ్విన్ కుమార్, మహబూబ్, మల్లేశం, చిన్న కట్ట మల్లేశం, ప్రశాంత్, అట్కారి అభి, పండు తదితరులు పాల్గొన్నారు.



## అందె బండ లక్ష్మీ నరసింహ స్వామినీ దర్శించుకున్న నాంపల్లి మాజీ జెడ్పిటిసి ఏవీ రెడ్డి

**నాంపల్లి ఫిబ్రవరి 17 న్యూస్,(వార్త వేదిక సూర్యా):** నాంపల్లి మండలంలోని మెల్లవాయి గ్రామంల శ్రీ అందేబండ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన నాంపల్లి మాజీ జెడ్పిటిసి ఎ వి రెడ్డి గారు ఈ కార్యక్రమంలో వారి వెంట ,మాజీ సర్పంచ్ మైవమ్మ నారాయణ ,భాస్కర్ రెడ్డి ,మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే అబ్బాస్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు గెలవాల్ రెడ్డి ,సాలయ్య ,చంటి, జె యాదగిరి, బి .బాబు ,తోటపల్లి శ్రీను, జి .గిరి, బొడ్డుపల్లి రాములు ,నాగరాజు, తదితరులు ఉన్నారు.



## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు

**జిల్లా అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్ నాయక్ , రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్**

**దేవరకొండ, ఫిబ్రవరి 17(వార్త వేదిక సూర్య):** భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి గౌరవ చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా దేవరకొండ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్స్ ఆవరణలో మొక్కలు నాటుట మరియు కేక్ కటింగ్ చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ మరియు రాష్ట్ర నాయకులూ కేతావత్ భీల్యా నాయక్ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి సారథ్యం లో తెలంగాణ రాష్ట్రము అభివృద్ధి చెందింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులూ గాజుల ఆంజనేయులు , మండల అధ్యక్షులు టీ వీ ఎన్ రెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి శుభాష్ గౌడ్ గాజుల రాజేష్ , నల్లగాను సత్యనారాయణ ,విరమోని అంజి గౌడ్ ,కడారి సైదుల్ యాదవ్ , నేనావత్ కళ్యాణ్ నాయక్ బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు , కొండ భీమనపల్లి బి.ఆర్.ఎస్ కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.



## నాగరాజును సన్మానించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ ఫిబ్రవరి 17 న్యూస్ (వార్త వేదిక సూర్య):** పద్మశాలి సంఘం దేవరకొండ పట్టణ ప్రధాన కార్య దర్శిగా పగిడిమర్రి నాగరాజుఎన్నికైన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సన్మా నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత రాజకీయంగా ఎదగాలని ఆయన అన్నారు. పద్మశాలిలకు అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్య క్షులు వేముల రాజు, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులసిరాం, వాడిత్య బాలు, బషీర్, జమీర్ బాబా తదితరున్నారు.

## కాంగ్రెస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలుగా బోయిని ఝాన్సీ ముదిరాజ్

**వరుసగా మూడోసారి ఎన్నిక**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తా**

**ఎన్నికకు సహకరించిన ప్రభుత్వ విప్, రాష్ట్ర, జిల్లా,అధ్యక్షులకు ,సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు**

**మోటకొండూరు కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ ముదిరాజ్**



**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య :** కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మోటకొండూర్ మండల అధ్యక్షురాలు ఇక్కుర్తి గ్రామానికి చెందిన బోయినీ ఝాన్సి ముదిరాజ్ నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ లా చేతుల మీదుగా నియకమ పత్రాన్ని అందుకున్నారు. ఈ ఎన్నికతో వరుసగా మూడు సార్లు మహిళా అధ్యక్షురాలు గా ఎన్నికైన ఘనత ఆమెకే దక్కింది. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ ఎన్నికకు సహాకరించిన ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య కు, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు,జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ కు, మోటకొండూరు మండల అధ్యక్షుడు గంగాపురం మల్లేష్ , సినియార్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం బలోపితం కోసం కృషి చేస్తామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం కోసం మహిళా విభాగం తరఫున కృషి చేస్తామని అన్నారు.




## మణికొండలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** తెలంగాణ జాతి మొత్తం ప్రజలను జాగృతం చేసిన జననేత, దశాబ్దాల స్వరాష్ట్ర కలలను సాకారం చేసిన జాతిపిత, పదేళ్ల పాలన స్వర్ణయుగంగా పాలించిన, ప్రతి పథకం దేశానికే ఆదర్శంగా, రూపకల్పనలో వినూత్నంగా, ఆచరణలో అద్వితీయంగా అమలులో విప్లవాత్మ కంగా విరజిల్లిన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని మణికొండ బీఆర్ఎస్ నాయకులు కొనియాడారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకోని మణికొండలోని పంచవటి కాలనీ రోడ్ నెంబర్ 10లో శివాలయం పూజా, పైపులైన్ రోడ్డులో ఉన్న రేణుక ఎల్లమ్మ గుడి వద్ద టపాకాయలు పేల్చడం, కేక్‌కటింగ్, మిఠాయిలతో కూడిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిరవ్హించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, మహిళా అధ్యక్షురాలు పట్లోళ్ల రూపారెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, గోరుకంటి విఠల్, ఏర్పుల శ్రీకాంత్, సంఘం శ్రీకాంత్, బుద్దోళ్ల బాబు, రాఘవేందర్, మాల్యాద్రినాయుడు, రాజేంద్రప్రసాద్, రామసుబ్బారెడ్డి, భానుచందర్, షేక్ ఆరిఫ్, సందీప్, దిలీప్, యాలాల కిరణ్, శ్రీబాబు, సుమనళిని,బొడ్డు శ్రీధర్, జై, మహేష్, రాజు, జై రమేష్, మంజు, రవిసాగర్, రేఖ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలకు పరిష్కారాలు చూపించడమే తన లక్ష్యం

**- రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** ప్రజల సమస్యలను తెలుసుకోని వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ సూచించారు. ప్రేమావతిపేట్ నుంచి అగ్రికల్చర్





యూనివర్సిటీలోకి వెళ్లే రహదారిని యూనివర్సిటీ అధికారులు మూసి వేస్తారని ప్రేమావతిపేట్ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించి ప్రేమావతిపేట్ వాసులతో కలిసి యూనివర్సిటీ వీసీ జానయ్యను కలిసి రోడ్డు విషయంలో ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను వీసీ దృష్టికి తీసుకువచ్చారు. ఆయనతో చర్చించి ప్రేమావతిపేటగ్ నుంచి యూనివర్సిటీలోకి వెళ్లడానికి కనీసం 6 పీట్ల రోడ్డు వదలాలని అక్కడ గేటు ఏర్పాటు చేయాలని కోరగా యూనివర్సిటీ వీసీ సానుకూలంగా స్పందించారన్నారు. రోడ్డు మూసీ వేసిన రోడ్డు తెరుచుటకు అనుమతి ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా ప్రేమావతి పేట్ వాసులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట నాయకులు మల్లేష్, సూర్యం, రాజ్‌కుమార్, సుమన్ తదితరులున్నారు.

## ఘనంగా శ్రీ శివరామకృష్ణ దేవతామూర్తుల యంత్ర ప్రతిష్ట మహాకుంభాభిషేకం మహొత్సవం

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగీరు మున్సిపల్‌కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ గ్రామంలో సోమవారం శ్రీ శివరామకృష్ణ దేవతామూర్తుల యంత్ర ప్రతిష్ట మహాకుంభాభిషేకం మహొత్సవం ఘనంగా జరిగింది. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హంపి వీరుపాక్ష విద్యారణ్య పీఠాధిస్వరులు





శ్రీశ్రీశ్రీ విద్యారణ్యభారతి స్వామి చేతుల మీదుగా ఈ కార్యక్రమం కొనసాగింది. స్వామి వారి చల్లని ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆస్వమి వారిని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రాందాస్‌ముదిరాజ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అన్నపురెడ్డి భీమార్జున్‌రెడ్డి, శేఖర్‌ముదిరాజ్, పూలపల్లి కృష్ణారెడ్డి, కడారి జనార్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ ప్రశాంత్‌నాయక్, నిఖిల సంగారెడ్డి, సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

